ప్రజాశక్తి

బుధవారం 24 డిసెంబర్ 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

ముడిపడని జెడ్‌పి భేటి

- 5 నెలలు దాటినా సమావేశం ఏర్పాటుపై మీనమేషాలు
- తమ వాణిని వినిపించుకునే అవకాశం లేదంటున్న జెడ్‌పిటిసిలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగి నాలుగు నెలలు దాటినా ఇంత వరకు తిరిగి సమావేశాన్ని ఏర్పాటు చేయలేదు. జులై 4న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. మూడు నెలలకు ఒక సారి సమావేశం నిర్వహించాలనే ప్రభుత్వ నిబంధనల ప్రకారం అక్టోబరు 29న ఏర్పాటు చేశారు. అదేరోజు మొంథా తుపాను తీవ్రతతో మెజార్టీ సభ్యులు సమావేశానికి హాజరు కాలేకపోయారు. కేవలం ఎనిమిది మంది సభ్యులు రావడం వల్ల కోరం లేక సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్టు జెడ్‌పి చైర్‌పర్సన్ హెనీ క్రీస్టినా ప్రకటించారు. త్వరలో తిరిగి సమావేశాన్ని నిర్వహిస్తామని ఆమె ప్రకటించారు. కొన్ని అవాంతరాల వల్ల సమావేశం జరగకుండా వాయిదా పడితే మళ్లీ 15 రోజుల్లో సమావేవాన్ని నిర్వహించాల్సి ఉందని, కానీ దాదాపు రెండు నెలలవుతున్నా సమావేశం నిర్వహణపై తమకింకా సమాచారం లేదని పలువురు జెడ్‌పిటిసిలు తెలిపారు.

గ్రామాలల్లో అనేక సమస్యలు పరిష్కారానికి నోచక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వీటిని జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధుల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే అవకాశం లేకుండా పోతోందని రొంపిచర్ల జెడ్‌పిటిసి పిల్లి ఓబుల్ రెడ్డి వ్యాఖ్యానించారు. గత నెల 26న స్టాండింగ్ కమిటీల సమావేశం నిర్వహించినా సర్వసభ్య సమావేశం జరపలేదు. వాయిదా పడిన సర్వ సభ్య సమావేశంపై ఎటూ తేల్చడం లేదని వైసిపి సభ్యులు చెబుతున్నారు. జిల్లా పరిషత్‌లో వైసిపికి సంపూర్ణ మెజార్టీ ఉండటం వల్ల ఆ పార్టీకి జెడ్‌పిటిసిలు, ఎమ్మెల్సీలు ప్రభుత్వాన్ని విమర్శిస్తారనే భావనతో అధికారులు కూడా సమావేశం నిర్వహణకు ఆసక్తి చూపడం లేదని తెలిసింది. అంతేగాక వైసిపి నుంచి టిడిపిలో చేరిన జెడ్‌పి జెడ్‌పి చైర్‌పర్సన్ హెనీ క్రిస్టీనాపై వైసిపి సభ్యులు తీవ్ర అసంతృప్తిగా ఉన్నారు. జిల్లా పరిషత్‌లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై క్రిస్టీనాను లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తారని ఆమె కూడా సమావేశం నిర్వహణపై కాలయాపన చేస్తున్నారని తెలిసింది. గతేడాది కాలంలో రెండుసార్లే పూర్తి స్థాయి సమావేశాలు జరిగాయి. గత జులై 4న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. మళ్లీ ఇప్పటి వరకు సమావేశం జరగపోవడంతో త్వరలో పంచాయతీరాజ్ కమిషనర్‌ను, రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను కలిసి ఫిర్యాదు చేయాలని వైసిపి సభ్యులు యోచిస్తున్నారు. జిల్లా పరిషత్ పాలకవర్గం కాలపరిమితి వచ్చే సెప్టెంబరు 24తో ముగియనుందని ఈ నేపథ్యంలో ఇంకా రెండు మూడు సమావేశాల కంటే జరిగే అవకాశం లేదని పలువురు ఎంపిపిలు వ్యాఖ్యానించారు.

రైతుల పన్నులతో కాల్వల మెరుగుదల

- వరద నీటిని వాటాగా లెక్కేస్తే నష్టపోతాం - పల్నాడు ఇన్‌ఛార్జి మంత్రి రవికుమార్
- ఫిబ్రవరిలో జిల్లా పర్యటనకు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ : కలెక్టర్ కృతిక శుక్ల

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వరదల సమయంలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుంచి వదిలిన నీటిని సైతం కృష్ణా జలాల్లో వినియోగించుకున్న నీటిగా లెక్కించడం వల్ల రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన నీటిని కోల్పోవాల్సి వస్తోందని విద్యుత్ శాఖ మంత్రి, పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించిన సాగునీటి సలహా మండలి సమావేశంలో మంత్రి మాట్లాడుతూ సాగునీటిపై రైతుల నుంచి పన్నులు వసూలు చేసి కాల్వల నిర్వహణ మెరుగు పరచాలన్నారు. ఎత్తిపోతల పథకాల మెరుగైన నిర్వహణకు మొబైల్ లిఫ్ట్ పరికరాలు, నూతన ట్రాన్స్ ఫార్మర్లపై ప్రతిపాదనలు పంపాలని సూచించారు. కాల్వల ద్వారా నీటి వృథాను నివారించేందుకు డిజాస్టర్ మేనేజ్‌మెంట్ నిధులు వినియోగిస్తామన్నారు. ఇందుకు

సమీక్షలో మంత్రి రవికుమార్, ఎంపీ, కలెక్టర్ తదితరులు

రూ.60 లక్షల వరకూ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ నిధులు మంజూరు అవకాశం ఉందని కలెక్టర్ కృతిక శుక్లా తెలిపారు.

జిఎస్‌టి తగ్గింపు ఫలాలు పీఎం సూర్యఘర్ లబ్ధిదార్లకు అందాలి

జీఎస్టీ తగ్గింపు ఫలాలు పీఎం సూర్యఘర్ ద్వారా ఇళ్లపై సౌర ఫలకాలు ఏర్పాటు చేసుకునే లబ్ధిదారులకు అందించేలా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. డిఆర్‌సి సమావేశంలో

2లో

మాట్లాడుతున్న ఈమని అప్పారావు

ఉపాధి హామీ చట్టం పునరుద్ధరణ కోసం

27న చలో రాజ్‌భవన్

ప్రజాశక్తి-గుంటూరు

పని హక్కును కాలరాసి, జాతిపిత మహాత్మా గాంధీ పేరుతో ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని విబిజి రాంజీ పేరుతో తెచ్చిన కొత్త పథకాన్ని రద్దు చేయాలని, ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్‌ను పునరుద్ధరించాలని కోరుతూ వ్యవసాయ కార్మిక, రైతు, కౌలు రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 27న 'చలో రాజ్‌భవన్' నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు తెలిపారు. స్థానిక బ్రాడీపేటలోని కొరటాల భవన్‌లో వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, కౌలురైతు సంఘం, సిఐటియు ముఖ్య కార్యకర్తల సమావేశం కౌలురైతు సంఘం జిల్లా నాయకులు పాశం రామారావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. అప్పారావు మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా వ్యవసాయ కార్మికులతోపాటు, చిన్న సన్నకారు రైతులకు అన్నం పెట్టి, లక్షలాది ఎకరాల పేదల భూమిని అభివృద్ధి చేసి, వేలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయటానికే కేంద్రం కుట్ర పూరితంగా కొత్త పథకం తెచ్చిందన్నారు. జాతిపిత గాంధీ పేరును తొలగించి, గాడ్సే వారుసులమని బిజెపి నేతలు నిరూపించుకున్నారన్నారు. పని హక్కుకు గ్యారంటీ లేకుండా కొత్త చట్టం తెచ్చినా, నిధులు పెంచకుండా పనిదినాలు 125రోజులకు పెంచినా పేదలకు ఎలాంటి ఉపయోగమూ ఉండదని చెప్పారు. కేంద్రం

2లో

రోడ్డు ప్రమాదాలను నియంత్రించండి

మాదకద్రవ్యాల విక్రయంపై నిఘా పెంచాలి - నేర సమీక్షలో గుంటూరు రేంజి ఐజి

- 2 లో

27న చలో రాజ్‌భవన్

(మొదటి పేజీ తరువాయి)

ఇస్తున్న 90 శాతం నిధులను 60 శాతానికి తగ్గించుకొని, మిగిలిన వాటిని రాష్ట్రాలపై భారం మోపిందని విమర్శించారు. జాబ్ కార్డు ఉన్న వారికి ఏడాదిలో ఎప్పుడైనా వంద రోజులు పనిచేసే అవకాశం, పని కల్పించలేకపోతే భృతి చెల్లించటం వంటి సదుపాయాలు ఇప్పటిదాకా ఉన్నాయని, కొత్త చట్టంలో అవేమీ ఉండవని తెలిపారు.

సిఐటియు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ పేదలకు అన్యాయం చేస్తూ తెచ్చిన కొత్త చట్టానికి రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీల ఎంపీలందరూ సహకరించారని విమర్శించారు. పేదల ఓట్లతో గెలిచి పేదలకు నష్టం చేసే చట్టాలు చేస్తున్నారన్నారు. 2005 ఉపాధి చట్టం వల్ల రాష్ట్రంలో వేలాదిమంది చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చాయని, కొత్త చట్టం వల్ల ఉన్న ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని చెప్పారు. ఇప్పటికే క్రమంగా బడ్జెట్‌ను కుదిస్తూ వస్తున్నారని, చట్టాన్ని పథకంగా మార్చటం వల్ల పూర్తిగా నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఉందని అన్నారు. రైతుసంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్ మాట్లాడుతూ 2005 ఉపాధి హామీ చట్టం వల్ల రాష్ట్రంలో 25 లక్షల పేద చిన్న కారు రైతులు భూములు అభివృద్ధి అయ్యాయని, కాల్వలు, చెరువులు పూడిక తీయడం వల్ల భూగర్భ జలాలు పెరిగాయని చెప్పారు. వ్యవసాయ పనుల్లేని రోజుల్లో పేద రైతులు ఉపాధి హామీ పనిచేశారని, 2025 కొత్త చట్టం వల్ల పనులు కోల్పోయే పరిస్థితి ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఉపాధి హామీ చట్టం పునరుద్ధరణ కోసం నిర్వహించే చలో రాజ్ భవన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సంఘాల పిలుపునిచ్చారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జె.బాలరాజు, సిఐటియు జిల్లా నాయకులు ఎం.రవి, బి.వెంకటేశ్వరరావు, ఎస్ఎస్ చెంగయ్య, కౌలురైతు సంఘం జిల్లా నాయకులు పి.కృష్ణ పాల్గొన్నారు.

కృష్ణానదిలో గుర్తుతెలియని మృతదేహం

ప్రజాశక్తి- తాడేపల్లి

సీతానగరం వైపు కృష్ణా నదిలో గుర్తు తెలియని మృతదేహం ఒడ్డుకు కొట్టుకు వచ్చింది. మృతునికి 30-35 ఏళ్లుంటాయని, వంటిపై బ్లూ కలర్ చొక్కా, నలుపు ముక్కు పొడి రంగు కలిసిన ప్యాంటు ఉన్నాయని పోలీసులు తెలిపారు. వివరాలు తెలిసిన వారు సిఐ వీరేంద్రబాబు : 8688831361, లేదా ఎస్ఐ : 8688831865 నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

బాలచందర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : తమిళ చిత్రసీమలో పలువురు నటీనటులు, సాంకేతిక నిపుణులను అవిష్కరింపజేసిన కె బాలచందర్ వద్ద శిష్యుడిగా అవకాశం లభించడం తాను చేసుకున్న పూర్వజన్మ సుక అతమని సిని దర్శకులు దిలీప్ రాజా అన్నారు. దాదా సాహెబ్ అవార్డు గ్రహీత కె బాలచందర్ 11వ వర్ధంతిని స్థానిక మా అసోసియేషన్ 24 విభాగాల యూనియన్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. దిలీప్ రాజా మాట్లాడుతూ గ్రాఫిక్స్, విఎఫ్ఎక్స్ మాయాజాలం లేనిరోజుల్లో వెండితెరపై అద్భుతాలు సృష్టించిన మహాదర్శకుడు బాలచందర్ అని కొనియాడారు. రజినీకాంత్, కమల హసన్, మమ్ముట్టి, శ్రీదేవి, జయప్రద, జయసుధ,ప్రకాష్ రాజ్, లాంటి అగ్ర నటీనటీలను సినీ పరిశ్రమకు పరిచయం చేసారని తెలిపారు. మరోచరిత్ర, అంతులేని కథ, ఆకలి రాజ్యం, ఇది కథ కాదు, గుప్పెడు మనసు, కోకిలమ్మ, ఏక్ తుజే కేలియే లాంటి బ్లాక్ బస్టర్ చిత్రాలకు దర్శకత్వం వహించి నేటితరం దర్శకులకు మార్గదర్శకులయ్యారని పేర్కొన్నారు. మెలోడ్రామాలకు పరిమతమౌతున్న సినిమాలకు సహజసిద్ధమైన రంగులద్ది చరిత్ర సృష్టించిన బాలచందర్ నేటితరం దర్శకులకు ఆదర్శమని సినీ నటులు మీసాల భాస్కర్ అన్నారు. కార్యక్రమంలో సిని సహాయ దర్శకులు గాజులపల్లి రాముడు, నటులు మిలటరీ ప్రసాద్, పినపాటి సురేష్‌బాబు, కారుమురు శివరామిరెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలను నియంత్రించండి

మాదకద్రవ్యాల విక్రయంపై నిఘా పెంచాలి - నేర సమీక్షలో గుంటూరు రేంజి ఐజి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రోడ్డు ప్రమాదాలు, మాదక ద్రవ్యాల నివారణ పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని గుంటూరు రేజి సర్వ శ్రేష్ట త్రిపాఠి ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం నిర్వహించిన నేర సమీక్షకు ఆయన హాజరయ్యారు శాంతి భద్రతల పరిరక్షణ, పెండింగులో ఉన్న కేసుల విచారణ పురోగతి, రోడ్డు ప్రమాదాలు, మాదక ద్రవ్యాల నివారణ చర్యలు, రౌడీషీటర్లు, ఇతర నేరస్తులపై తీసుకుంటున్న చర్యలు, గ్రీవెన్సు ఫిర్యాదుల పరిష్కారం, ప్రజలు పోలీస్ అధికారులు, సిబ్బంది అందిస్తున్న సేవలు మొదలగు పలు అంశాలపై సమీక్షించిన ఐజి మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్లో ప్రతి రోజు రెండు పూటల పోలీస్ సిబ్బందికి రోల్ కాల్ నిర్వహించి, వారు చేస్తున్న విధుల గురించి సమీక్ష నిర్వహించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టి, రోడ్డు భద్రతా నియమాలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్లో ముఖ్యమైన 10 మంది రౌడీ షీటర్లను ఎంపిక చేసి, వారిపై నిఘా ఉంచి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని చెప్పారు. నూతన చట్టాలపై ప్రతిఒక్క పోలీస్ అధికారి విస్తృత అవగాహన కలిగి ఉండాలన్నారు. మాదక ద్రవ్యాల నివారణ కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, మాదక ద్రవ్యాల కేసు నమోదైనా వ్యక్తిపై తప్పకుండా సస్పెక్ట్ షీట్ నమోదు చేయాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఉత్తమమైన పోలీస్ సేవలు అందించాలన్నారు.

జిల్లా ఎస్పి వకుల్ జిందాల్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా ఎక్కడ జరుగుతున్నాయో ఆ ప్రదేశాల్లో స్పీడ్ బ్రేకర్లు, జిగ్జాగ్ లైన్లు, మొబైల్ స్టాప్ బోర్డులు, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. రోడ్డు భద్రత గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సర్వీస్ రోడ్డు నుండి హైవే రోడ్డులోకి ద్వి, త్రీ చక్ర వాహనాలు ప్రయాణించకుండా చూస్తూ, హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ పెట్టుకోవడం, ఇతర రోడ్డు నియమాలు పాటించని వారిపై ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, మధ్యాహ్నం 3 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని చెప్పారు. శక్తి కాల్స్ అందిన వెంటనే స్పందించి, ఘటన స్థలానికి చేరుకొని పరిష్కారం చూపించాలన్నారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది, మహిళా పోలీసుల సహకారంతో శక్తి యాప్, మాదక ద్రవ్యాల

సమీక్షలో మాట్లాడుతున్న ఎస్పీ వకుల్ జిందాల్

గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతివారం సమావేశాలు నిర్వహించి గ్రామాలు/వార్డుల శాంతి భద్రత, సీసీ కెమెరాల ఏర్పాటు, నిర్వహణపై సమీక్షించాలని ఆదేశించారు. విద్యార్థులకు స్వీయ రక్షణ చర్యలకు సంబంధించి వారికి అవసరమైన ప్రాణ రక్షణ విద్యలను మంచి సుశిక్షితులైన వారితో నేర్పించాలని, ఇందుకు సంబంధిత విద్యా సంస్థల యాజమాన్యం సహకారం తీసుకోవాలని సూచించారు. డయల్ 100, 112 ద్వారా అందే కాల్స్‌కు వెంటనే స్పందించి, ఘటన స్థలానికి చేరుకొని సమస్యలు పరిష్కరించాలన్నారు. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రాత్రి సమయాల్లో అనవసరంగా తిరుగుతూ, శాంతి భద్రతల పరిరక్షణకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రాత్రిపూట అనుమానాస్పదంగా తిరిగే వారిని అదుపులోకి తీసుకొని సాంకేతిక పరికరాల సహాయంతో వారి వివరాలు పరిశీలించాలన్నారు. వారి వేలిముద్రలతో పాటు వివరాలను కూడా పోలీస్ డేటా బేస్‌లో నమోదు చేయాలన్నారు. సమీక్షలో అదనపు ఎస్పిలు జి.వి.రమణమూర్తి, ఎ.హనుమంతు, డిఎస్పిలు, సిఐలు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి మాట్లాడుతూ గతంలో ధరలకే సోలార్ ప్యానెళ్లు అందిస్తామనే వెండర్లపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడికక్కడ పంటల వారీగా ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తే రైతుకు లాభం చేకూరుతుందని, పామాయిల్ పెంపకం, ప్రాసెసింగ్ సెంటర్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో స్థానిక రైతుల పంట కొనుగోలుకే ప్రాధాన్యమన్నారు. మెడికల్ ఆఫీసర్ల పోస్టులు, వైద్య సిబ్బంది పోస్టులను కలెక్టర్ల స్థాయిలో భర్తీ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఉపాధి హామీ మెటీరియల్ కాంపోనెంట్ నిధులను అన్ని నియోజక వర్గాలకు దామాషా పద్ధతిలో ఖర్చు చేయాలని చెప్పారు. ఉపాధి హామీ వేతనాలు రాష్ట్ర సగటు రూ.208తో పోలిస్తే జిల్లాలో రూ.162 మాత్రమే దక్కుతున్నాయని ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు ప్రస్తావించారు.

కేంద్ర మంత్రి వస్తున్నారు.. బ్యాంకులు లక్ష్యాలు సాధించాలి

రైతుల పన్నులతో కాల్వల మెరుగుదల

పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల మాట్లాడుతూ ఫిబ్రవరిలో పల్నాడు జిల్లాలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పర్యటన నేపథ్యంలో బ్యాంకులకు నిర్దేశించిన అన్ని రకాల రుణాల లక్ష్యాలను ఆర్థిక సంవత్సరం నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. జీవన సురక్ష పాలసీల కింద 527 గ్రామ పంచాయతీల ప్రజలను కవర్ చేయాలని, పిఎంజెజెబివై, పిఎంఎస్‌బివై ఇన్సూరెన్స్ పథకాలను అన్ని కుటుంబాలకు వర్తింపజేయాలని చెప్పారు. 7 మున్సిపాలిటీల్లోని వీధి వ్యాపారులకు 100 శాతం పిఎం స్వానిధి కింద అందరినీ కవర్ చేయాలన్నారు. సూర్య ఘర్ పథకానికి ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని నమూనాగా చేసేందుకు బ్యాంకర్లు సహకరించాలని సూచించారు. ఎంపీ మాట్లాడుతూ సిఎస్ఆర్ పథకం ద్వారా బ్యాంకులు జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థలకు కంప్యూటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.

కలెక్టర్ మాట్లాడుతూ 2031 అంగన్వాడి కేంద్రాల్లోని 160235 మంది పిల్లలున్నారని వారిలో 136251 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి 21790 మందికి సమస్యలున్నట్లు గుర్తించామని, 1-10 తరగతి తరగతుల్లో 172305 మంది పిల్లల్లో 103156 మంది పిల్లలు ఆరోగ్య పరీక్షలు చేసి 19009 మందికి ఆరోగ్య సమస్యలున్నట్లు గుర్తించామని వివరించారు. వారికి వైద్యసేవలు అందించాలన్నారు. అప్పుడే పుట్టిన పిల్లలు నుంచి 19 ఏళ్ల వయసు వారికి పుట్టుకతో వచ్చే లోపాలు, బాల్యంలో వ్యాధులు, పోషకాహార లోపాలు, ఎదుగుదల లోపాలకు నరసరావుపేట ప్రభుత్వాస్పత్రిలోఉచిత వైద్య పరీక్షలు, ఆపరేషన్లు చేస్తారని తెలిపారు. సమావేశాల్లో ప్రభుత్వ విప్ జీవి ఆంజనేయులు, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, ఎమ్మెల్యేలు డాక్టర్ చదలవాడ అరవిందబాబు, జూలకంటి బ్రహ్మానందరెడ్డి, భాష్యం ప్రవీణ్, బ్యాంకర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా వివిఐటియు వార్షికోత్సవం

ప్రజాశక్తి - పెదకాకాని

నంబూరులోని వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్శిటీలో వార్షికోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. వివిఐటి కళాశాలగా 17 వార్షికోత్సవాలు జరుపుకొని విశ్వవిద్యాలయం హోదా దక్కించుకొన్న అనంతరం నిర్వహిస్తున్న ప్రథమ వార్షికోత్సవం కావటంతో విశేష కార్యక్రమాలతో ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. పూర్వవిద్యార్థి సమ్మేళనమూ ఏర్పాటు చేశారు.అనంతరం వివిఐటియు ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్, ప్రో ఛాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కొడాలి రాంబాబు, రిజిస్ట్రార్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి 2024-2025 విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను, పతకాలను ప్రదానం చేశారు. ఈ విద్యాసంవత్సరములో మెరుగైన ఉత్తీర్ణతా శాతాన్ని సాధించిన కంప్యూటర్ సైన్స్- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ (సి.ఎస్.ఎమ్) విభాగం అకడమిక్స్ టాపర్‌గా రోలింగ్

షీల్డ్‌ను దక్కించుకుంది. ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ వివిఐటి విశ్వవిద్యాలయం సంపూర్ణ క్రమశిక్షణ సంపూర్ణ విద్య నినాదముతో క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నదని తెలిపారు. యూనివర్శిటీ విద్యార్థులు అన్నిరంగాలలో రాణించి విజేతలుగా ఎదగడం సంతోషం కలిగించినదని చెపాపరు. విద్యార్థులు వారే అన్ని విషయాలలో శ్రద్ధ తీసుకొని నిర్వహిస్తున్న, యువజన, వార్షికోత్సవ వేడుకలు విజయవంతం కావటము వారిలో పెరిగిన ఆత్మవిశ్వాసానికి నిదర్శనమని అన్నారు.

ేడుకల్లో విభిన్న సంప్రదాయాల వస్త్రధారణతో విద్యార్థులు ప్రదర్శించిన సంప్రదాయ నడక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పగను సాధించడం కన్నా పగను జయించడమే అసలైన మానవత్వం అనే సందేశాన్ని అందించే విధంగా యూనివర్శిటి అధ్యాపకులచే 'మానవుడు' నాటకాన్ని ప్రదర్శించారు. వేడుకలో విద్యార్థుల బృంద నృత్యాలు, గీతాలాపన, సంగీతకచేరి అలరించింది. డీన్ ఆఫ్ అకడమిక్స్ డాక్టర్ కె.గిరిబాబు, అమెరికన్ ప్రొఫెసర్ దండు రాజు, విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

పల్నాడును హార్టికల్చర్ హబ్ చేస్తాం

ప్రజాశక్తి-వినుకొండ

జాతీయ రైతు దినోత్సవం సందర్భగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు కార్యాలయం వద్ద రైతు విజ్ఞాన యాత్రను మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. తక్కువ ఖర్చుతో అధిక లాభాలను ఆర్జించే ఉద్యానవన పంటలపై రైతులు మెలుకవలు నేర్చుకోవాలన్నారు. పండ్ల తోటలు, కూరగాయలు, ఆయిల్ ఫామ్ పంటలకు ప్రభుత్వం అనేక సబ్సిడీలు ఇస్తుందని తెలిపారు. గోదావరి ప్రాంతాల్లో ఉద్యాన పంట సాగును సందర్శించి సాగు పద్ధతులపై అవగతం చేసుకునేందుకు విజ్ఞాన యాత్రలు పెట్టడం జరిగిందన్నారు. పల్నాడు జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా మార్చడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని, 50 వేల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగు చేసేందుకు రైతులు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.

పోక్సో కేసు దర్యాప్తు అధికారులకు ఎస్‌పి అభినందన

ప్రజాశక్తి - తెనాలి

ఫోక్సో కేసులో నిందితునికి శిక్ష పడేలా దర్యాప్తు చేసిన పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మంగళవారం ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసా పత్రాలు అందించారు. వివరాలను పరిశీలిస్తే పట్టణ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జనవరి ఒకటి 2021న ఆరేళ్ల బాలికపై వైకుంటపురం ప్రాంతానికి చెందిన బిల్లా డేవిడ్ లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు అప్పటి ఏఎస్ఐ కె శ్యామల కేసు నమోదు చేయగా, అప్పటి డిఎస్పి స్రవంతి రాయ్, నరసరావుపేట దిశ పోలీస్ స్టేషన్ డి.ఎస్.పి యు రవిచంద్ర కేసు దర్యాప్తు చేశారు. పోలీసులు సమగ్రమైన ఆధారాలు కోర్టుకు సమర్పించడంతో నిందితునికి 20 సంవత్సరాల జైలు శిక్ష, రూ.10 వేలు జరిమానా ఫోక్సో కోర్టు న్యాయమూర్తి విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో మరో ఆరు నెలలు అదనంగా జైలు శిక్ష అనుభవించాలని తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ తరపున పిపి వెలినేని రాఘవయ్య వాదనలు వినిపించారు. డీఎస్పీ బి జనార్ధనరావు నేతత్వంలో వన్ టౌన్ సిఐ వి మల్లికార్జునరావు తగిన ఆధారాలు సమర్పించడంలో చాకచక్యంగా వ్యవహరించిన తీరును అభినందిస్తూ సీఐతోపాటు, హెడ్ కానిస్టేబుల్ కె సాంబశివరావు ను ఎస్పీ మంగళవారం నిర్వహించిన క్రైమ్ మీటింగ్ సందర్భంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందించినట్లు సీఐ తెలిపారు. ఎస్పీ నుంచి ప్రశంశలందుకున్న సిఐని, హెడ్ కానిస్టేబుల్ ను సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

ఎస్పీ నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న సిఐ మల్లికార్జునరావు

బహిరంగ ప్రకటన

క్రింద వివరించిన ఆస్తులను పంజాబ్ నేషనల్ బ్యాంక్, నరసరావుపేట శాఖ అనుకూలంగా తాకట్టు (Mortgage) పెట్టనుండటమైనది. ఈ తాకట్టు ద్వారా క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు పొందిన / పొందబోయే రుణ సదుపాయాలకు భద్రతగా ఉంచబడును. ఈ ఆస్తులపై ఎవరికైనా హక్కు, లీజ్, న్యాయ వివాదం లేదా ఇతర అభ్యంతరాలు ఉన్నట్లయితే, సంబంధిత ఆధారాలతో కలిసి ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 7 (ఏడు) రోజులలో వ్రాతపూర్వకంగా పంజాబ్ నేషనల్ బ్యాంక్, నరసరావుపేట శాఖను సంప్రదించవలెను. నిర్ణీత కాలంలో అభ్యంతరాలు రాకపోతే, ఏ అభ్యంతరాలు లేవని భావించి, బ్యాంకు తాకట్టు మరియు తదుపరి చర్యలను కొనసాగించును.

రుణగ్రహీతలు: 1) M/s. Pushpavathi Cold Storage Private Limited, కనపర్రు, మేనేజింగ్ డైరెక్టర్, శ్రీ నాతాని వెంకటేశ్వర్లు S/o సత్యనారాయణ, And 2) శ్రీమతి తరిగోపుల సురేఖ W/o శ్రీ నతాని వెంకటేశ్వర్లు, డోర్ నెం. 11-13-52/1, రామిరెడ్డిపేట, నరసరావుపేట, పల్నాడు జిల్లా.

ఆస్తుల షెడ్యూల్: పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, నరసరావుపేట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, నాదెండ్ల మండలం, కనపర్రు గ్రామం. Item No-1: 2.30. 497/2, 496/A1 & 496/A2, Ac. 1.10 సెంట్లు విస్తీర్ణం గల భూమి,కోల్డ్ స్టోరేజ్ భవనం మరియు అందులోని అన్ని ఫిక్చర్లుతో సహా.

తూర్పు - కొండ్రగుంట శ్రీనివాసరావు భూమి.
దక్షిణం - ప్రభుత్వ డోంక.
పడమర - షేక్ ఖాదర్ మస్తాన్ భూమి.
ఉత్తరం - నాతాని వెంకటేశ్వర్లు మిగిలిన భూమి.

పత్రాల పట్టిక:
1) విక్రయ దస్తావేజు డాక్యుమెంట్ నం. 16428/2009 ది.02.12.2009
2)విక్రయ దస్తావేజు డాక్యుమెంట్ నం.13102/2008 ది.0.10.2008 (మిస్సింగ్ డాక్యుమెంట్)
3) విక్రయ దస్తావేసు డాక్యుమెంట్ నం.2759/1991 ది.23.04.1991 (మిస్సింగ్ డాక్యుమెంట్)

స్థలం: నరసరావుపేట
ది: 24-12-2025

పంజాబ్ నేషనల్ బ్యాంక్ తరపున,
నరసరావుపేట శాఖ
అధీకృత సంతకదారు

సిఐటియు మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - తుళ్లూరు

సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు రాజధాని డివిజన్ కమిటీ కార్యదర్శి ఎం భాగ్యరాజు పిలుపునిచ్చారు. మహాసభల విజయవంతం కోసం సిఐటియు రాజధాని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మాస్ క్యాంపియన్ నిర్వహించారు. భాగ్యరాజు మాట్లాడుతూ, ఉద్యోగ, స్కీం వర్కర్ల, అసంఘటిత కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటాలు జరుపుతూ ప్రభుత్వ రంగ సంస్థలను, విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడుకోవడం కోసం సిఐటియు క షి చేస్తుందని చెప్పారు. కేంద్రంలో నరేంద్ర మోడీ తీసుకొస్తున్న కార్మిక చట్టాల సవరణకు వ్యతిరేకంగా పోరాటాలు జరుపుతోందని, భవిష్యత్తులో కార్మికులకు నష్టం చేకూర్చే చట్టాలపై ఉద్యమాలు చేయడం కోసం ఈ మహాసభలో ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కోటి, బుల్లెమ్మాయి,చంటి పాల్గొన్నారు.

నెహ్రూ నికేతన్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి తెనాలి : స్థానిక బోస్ రోడ్ లోని నెహ్రూ నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూలులో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పాస్టర్ జె ఆడమ్ కెనడి క్రిస్మస్ ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ దాసరి మాట్లాడుతూ అన్ని మతాలు సమానమేనని, పండుగలు వాటి ప్రాధాన్యతలు విద్యార్థులకు తెలియజేసేందుకు వేడుకలు నిర్వహించినట్లు చెప్పారు. విద్యార్థులు క్రీస్తు పుట్టుక నాటికను ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

వల్లభనేని వాణికి విశిష్ట సేవా పురస్కారం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణానికి చెందిన స్నేహ మహిళ మండలి అధ్యక్షురాలు వల్లభనేని వాణి విశిష్ట సేవా పురస్కారాన్ని అందుకున్నారు. విజయవాడలో ఇటీవల జరిగిన పి4 మార్గదర్శకుల మహోత్సవం కార్యక్రమం చాంబర్ ఆఫ్ రియాల్టర్స్, బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగింది. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడంతోపాటు మహిళా మండలి ద్వారా మహిళలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మంగళగిరి తాడేపల్లి బాలోత్సవ కమిటీ గౌరవ సలహాదారులుగాను, ఎస్ ఎన్ జి స్వఛరేద సంస్థలోనూ క్రియాశీలక పాత్ర, పిరమిడ్ ధ్యాన ప్రచారకురాలుగా, అలాగే కళాశాల, ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, మెడిటేషన్, కౌన్సిలింగ్ చేయడంలోనూ వాణి కృషి చేశారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో విశిష్ట సేవా పురస్కారం అందుకున్నట్లుగా మంగళవారం ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేసినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ వు చేతుల మీదుగా అవార్డును అందుకున్నట్లుగా ఆమె తెలిపారు. వాణి పురస్కారం అందుకోవడం పట్ల మంగళగిరి పట్టణానికి చెందిన ప్రముఖులు అభినందనలు తెలిపారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - భారత ప్రభుత్వ రంగ సంస్థ
కొరిటెపాడు బ్రాంచి (03141),
హరి హర మహల్ ఎదురుగా, కొరిటెపాడు, గుంటూరు-522007,
ఫోన్:0863-2251683, 9324988341
Mail:ubin0803146@unionbankofindia.bank

ఈ వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8 & 9 సదుపాయము క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **కొరిటెపాడు బ్రాంచి** కు తనఖా/ఛార్జ్ చేయబడిన, దిగువ వివరించబడిన స్థిరాస్తులను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి నిర్మాణాత్మకంగా స్వాధీనం చేసుకున్నారు. దిగువ స్థిరాస్తులను ఈ-వేలం అమ్మకం **"ఎక్కడ ఏది ఉన్నదో, అది ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి రావలసిన దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఖర్చులు/ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే ఈ-వేలం అమ్మకం ద్వారా **ది.09-01-2026**న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది: ఈ-వేలం ప్రారంభానికి ముందు వరకు.

ఈ వేలం తేది మరియు సమయం : 09-01-2026, మ॥ 12.00 గం. నుండి సా॥ 05.00 గం. వరకు (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపులతో)

ఋణగ్రహీత(లు)/కో-అప్లికెంట్/ తనఖాదారు(లు)/హామీదారు(లు): 1. శ్రీమతి కళింథా జీవికా రాణి, భర్త: నామ రాజ కుమార్, చిరునామా: ఫ్లాట్ నెం. 502, నాల్గవ అంతస్తు, వసుంధర హైట్స్, విజయ దుర్గా నగర్, హోసన్నా మందిర్ పక్కన, గోరంట్ల, గుంటూరు-522034.

బకాయి మొత్తం: ది.30.11.2025 నాటికి రూ. 39,06,712.38 (అక్షరాలా ముప్పై తొమ్మిది లక్షల ఆరు వేల ఏడు వందల పన్నెండు రూపాయల ముప్పై ఎనిమిది పైసలు మాత్రమే).

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్-ఏ: గుంటూరు జిల్లా, గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా మరియు కొరిటెపాడు సబ్-జిల్లా, గోరంట్ల గ్రామ పంచాయతీ ఏరియా, ప్రస్తుతం గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గోరంట్ల గ్రామం, డి.నెం. 488లో గల విస్తీర్ణం ఎకరా 6.92 సెంట్ల స్థలంలో వి.జి.టి.ఎం. యు.డి.ఎ, గుంటూరు క్రింద ఎల్.పి. నెం. 9/2006/జి.ఎన్.టి యొక్క ప్లాట్ నెం.లు 309 మరియు 310 ప్రకారం ప్లాట్లుగా విభజించబడిన ఎకరా 2.41 సెంట్ల విస్తీర్ణంలో ఉన్న 418 చదరపు గజాల స్థలంలో "వసుంధర హైట్స్" పేరుతో నిర్మించిన అపార్ట్‌మెంట్ బహుళ అంతస్తుల భవనం యొక్క **హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 308, **పడమర:** ప్లాట్ నెం. 311, **ఉత్తరం:** ప్లాట్ నెం. 313 & 314, **దక్షిణం:** 40 అడుగుల వెడల్పు గల రోడ్డు. ఈ హద్దుల లోపల 418 చదరపు గజాలు లేదా 349.48 చదరపు మీటర్ల స్థలంలో బహుళ అంతస్తుల "వసుంధర హైట్స్" అపార్ట్‌మెంట్ భవనం నిర్మించబడింది.

షెడ్యూల్-బి: గుంటూరు, గోరంట్ల, హోసన్నా మందిరం పక్కన, విజయ దుర్గా నగర్‌లో పైన పేర్కొన్న ఎ-షెడ్యూల్ ఆస్తిలో మొత్తం 418 చదరపు గజాల స్థలంలో అవిభక్త మరియు అనిశ్చితపు మరియు అవిభాజ్యపు వాటా విస్తీర్ణం 412 చదరపు గజాలు లేదా 34.44 చదరపు మీటర్ల స్థలం లో "వసుంధర హైట్స్" పేరు మరియు శైలిలో నిర్మించిన అపార్ట్‌మెంట్‌లో నాల్గవ అంతస్తులో గల ఒక డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్, ఫ్లాట్ నెం. 502 యొక్క **హద్దులు: తూర్పు:** ఖాళీ స్థలం, **దక్షిణం:** ఖాళీ స్థలం, **పడమర:** లిఫ్ట్, కామన్ కారిడార్ మరియు మెట్ల మార్గం, **ఉత్తరం:** ఖాళీ స్థలం. ఈ హద్దుల లోపల 1185 చ.అ.ల విస్తీర్ణంలో (కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్‌తో సహా) "వసుంధర హైట్స్" అపార్ట్‌మెంట్‌లో నాల్గవ అంతస్తులో ఉన్న ఒక డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ నెం. 502 మరియు అన్ని సౌకర్యాలు, దాని ఉమ్మడి మరియు సంయుక్త హక్కులు మరియు సౌలభ్యాలతో సహా.

రిజర్వు ధర (రూ.) : రూ. 32,65,000/-, **ధరావత్తు ధర : రిజర్వు ధర పై 10%**

విక్రయం గురించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి **www.unionbankofindia.co.in / https://baanknet.com** లో అందించిన లింక్‌ను సందర్శించండి.

తేది: 23.12.2025 **అధీకృత అధికారి**
ప్రదేశము: గుంటూరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

IN THE HON□BLE FAMILY COURT : GUNTUR
F.C.O.P.No.560/2025

Between:
SAJJA @ TALASEELA UMA MAHESWARI. ... Petitioner
AND
SAJJA TEJESH CHANDRA. ... Respondent

To:- (The Sole Respondent)
SAJJA TEJESH CHANDRA,
S/o.Sajja Raja Chandra Sekhara Rao, aged about 32 years, Hindu, Occupation: Government Employee, permanent resident of Old Door No.7-17-415, New Door No.33-2-43, Mallikarjunapet, 4th lane, Guntur, Andhra Pradesh- 522002.
Ph.No: 9030401586.

పై నంబరు గల పిటీషన్‌లో పిటీషనరు అయినటువంటి సజ్జా వురఫ్ తలశీల ఉమా మాహేశ్వరి రెస్పాండెంటు అయినటువంటి మీపై కాపురానికి తీసుకువెళ్ళమని పై కోర్టులో పిటీషను వేసియున్నారు. సదరు శ్రీ కోర్టువారు సమన్లు పంపిననూ అందుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు పేపరు పబ్లికేషన్‌కు ఉత్తర్వులు జారీచేసియున్నారు. కావున మీరు ది.17-02-2026 వ తేదీన ఉదయం 10-30ని॥లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో పై నంబరు గల పిటీషన్‌ను తీర్మానించబడునని తెలియజేయటమైనది.

Note: You can also track the status and adjournments of the case in ecourts website i.e., https://services.ecourts.gov.in/ecourtindia_v6/ using case CNR No. APFC050005152025

తేదీ :22-12-2025

NAGA SAI RAM THOTA,
Advocate, Guntur,
O/o. Door No.22-178/1,
Sri Nagar Main Road,
Potti Sriramulu Nagar 5th Line, Donka Road, Guntur-522002. Cell: 7671099227

ఒరిజినల్ దస్తావేజులు

సత్తెనపల్లి మండలం లక్కరాజుగార్లపాడు గ్రామానికి చెందిన సత్తెనపల్లి కోటేశ్వరరావు తండ్రి రత్తయ్య కు సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు పోయినవి. య.1.55సెంట్ల వ్యవసాయ భూమికి సంబంధించి నెంబర్ 6918/2012 గల ఒరిజినల్ దస్తావేజులు పోయినవి. 16-12-2025వ తేదీన దస్తావేజులు జీరాక్స్ తీయించుకునేందుకు లక్కరాజుగార్లపాడు నుండి ఆటోలో సత్తెనపల్లి వస్తుండగా మార్గమధ్యంలో పోయినవి. దొరికిన వారు ఈక్రింది చిరునామాకు తెలియపరచగలరు స్వయంగా తెచ్చి ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు
సత్తెనపల్లి కోటేశ్వరరావు, తండ్రి : రత్తయ్య
లక్కరాజుగార్లపాడు, సత్తెనపల్లి మండలం
సెల్ నెం: **8501022578**

మహారాజశ్రీ అడిషనల్ సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో నరసరావుపేట
ఐ.పి నెం. 08/2025

Between:
K. Anil Kumar ..... Pertioner
V/s
G. China Koteswara Rao & Others .... Respondents

R1: Gangisetty China Koteswara Rao S/o Late Pedaaiah, Boggavaram(v), H/o Peddakondaya Palem (v), Ipur (m), Palnadu (D)

పై నెంబరు ఐ.పి లోని ఇందులో R1 ఎన్ని పర్యాయములు నోటిసులు పంపినను తీసుకొని కారణంగా ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా మీరు నోటిసు నిమిత్తం ది. 09-01-2026వ తేదికి వాయిదా వేసివున్నారు. ఆ రోజున మీరు ఉదయం 10-30 గం॥లకు శ్రీకోర్టువారి ఎదుట స్వయంగా గానీ, అడ్వకేట్ గారి ద్వారా గానీ, హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా తేది: 09-01-2026

Sri B.M.N.Murthy,
Sri T.Srinivasara Rao,
Advocates, Narasaraopet,

ఉద్యోగి పై దాడి చేసిన వ్యక్తిపై కేసు

ప్రజాశక్తి - తెనాలి

మున్సిపల్ ఉద్యోగిపై దాడికి పాల్పడిన వ్యక్తిపై పట్టణ ఒన్ టౌన్ పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో చైన్ మెన్ గా పనిచేస్తున్న పి వెంకట రామయ్య పై 13వ వార్డు కౌన్సిలర్ కుర్ర సుజాత భర్త కుర్ర శ్రీనివాసరావు దాడి చేసినట్లు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

వక్ఫ్‌భూముల భూసేకరణపై కౌలు రైతుల ఆందోళన

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి మండలం చిన్న కాకాని గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 201, 204లలో అంజుమన్ వక్ఫ్‌వారికి చెందిన సుమారు 71.57 సెంట్ల భూములు ఉన్నాయి. ఈ భూములను గత దాదాపు వంద సంవత్సరాలుగా గ్రామానికి చెందిన సుమారు 50 మంది కౌలు రైతులు సాగు చేసుకుంటూ తమ కుటుంబాలను పోషించుకుంటు న్నట్లు తెలిపారు. తాతల కాలం నుంచే సదరు భూములను కౌలుకు తీసుకుని ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా అంజుమన్‌కు కౌలు చెల్లిస్తూ జీవనాధారం పొందుతున్నా మని రైతులు పేర్కొన్నారు. ఇటీవల ప్రభుత్వం ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు నిమిత్తం చినకాకాని గ్రామంలోని అంజుమన్ వక్ఫ్‌భూములను భూసేకరణ చేయనున్నట్లు, దీనికి సంబంధించి నోటీసులు కూడా జారీ చేసినట్లు తెలిసిందని కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం గ్రామంలోని కౌలు రైతులు సిపిఐ నాయకులతో కలిసి మంగళగిరి మండల డిప్యూటీ తాసిల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి కార్యక్రమాలకు తాము వ్యతిరేకం కాదని, అయితే వందేళ్లుగా ఈ భూములపై ఆధారపడి జీవిస్తున్న పేద కౌలు రైతుల జీవనోపాధిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. వినతి పత్రం అందజేసిన వారి ఆర్ చంద్రమోహన్, సుంకర చంద్రారావు, సుంకర కోటేశ్వరరావు, బొర్రా రామకృష్ణ అడపా బాబురావు, సుంకర సుబ్బారావు, పాల్గొన్నారు.

డ్రగ్ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా 'సంకల్పం'

ప్రజాశక్తి- తాడేపల్లి

డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా సంకల్పం కార్యక్రమం గుంటూరు జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందాల్, ఐపీఎస్ ఆదేశాల మేరకు తాడేపల్లి పట్టణంతో పాటు గ్రామాల్లో మత్తు వీడండి - ఆరోగ్యంగా ఉండండి అనే నినాదంతో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తాడేపల్లి సిఐ వీరేంద్రబాబు తెలిపారు. మంగళవారం రాత్రి తాడేపల్లి మున్సిపల్ జోనల్ కార్యాలయం వద్ద డ్రగ్స్ రహిత రాష్ట్రమే మా లక్ష్యమని ప్రజలతోప్రమాణం చేయించారు. ఆంధ్రప్రదేశ్‌ను డ్రగ్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో మండలంలోని వివిధ ప్రాంతాల్లో 'సంకల్పం' అనే ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే యువత ముఖ్యంగా మత్తు పదార్థాలకు దూరంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యలు గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఇటువంటి అవగాహన కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని తెలిపారు.

పాస్టర్‌లకు వస్త్రాలు పంపిణీ

ప్రజాశక్తి- తాడేపల్లి

క్రిస్మస్ పండుగ సందర్భంగా పాస్టర్‌లకు ఐటీ మరియు ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో టిడిపి తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో మంగళవారం తాడేపల్లిలోని పలువురు పాస్టర్లకు నూతన వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవళ్ళ ప్రసాద్,బుర్ర ముక్కు వెంకటరెడ్డి, కేళి కరుణాకర్, తురక దుర్గారావు,తాడిబోయిన గోపి, యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ భాస్కర్, షౌకత్, కొరపాటి విజయ్, అద్దంకి మురళి, ఎస్ కే బాజీ, శ్రీను, పుల్లారెడ్డి, ఎస్కే మస్తాన్ వలి, దర్శి హరికష్ణ,తదితరులు పాల్గొన్నారు.

ఆధిపత్య పోరులో అడిగొప్పల రక్తసిక్తం

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

వైరివర్గాల గొడ్డళ్లు, వేటకొడవళ్లు, నాటుబాంబులతో దాడులు, ప్రతిదాడులతో ఆ గ్రామంలో నెత్తురు చిమ్మింది. ఆధిపత్య వర్గాలు, పీపుల్స్‌వార్ మిలిటెంట్లు, పోలీసులు, వార్ సానుభూతిపరుల మూక దాడులు, తుపాకీ కాల్పులు, క్లైమోర్ మైన్స్ మోతలతో దద్దరిల్లిన ఆ గ్రామ చరిత్ర అంతా రక్తసిక్తమే..

పల్నాడు జిల్లా దుర్గి మండల కేంద్రానికి 9 కిలోమీటర్లు, కారంపూడికి 11 కిలోమీటర్లు దూరంలో ఉన్న అడిగొప్పల గ్రామం నాగార్జునసాగర్ కుడి కాల్వ జలాలతో మాగాణి పంటలతో పచ్చగా అలరాలుతుండేది. గ్రామ ఆధిపత్యం కోసం వైరివర్గాలు 90వ దశకం వరకు దాడులు, ప్రతిదాడులతో గ్రామంలో నెత్తురు పారించారు. గ్రామానికి చెందిన కొనకంచి వీరయ్య హత్య కేసులోని నిందితులు నర్సరావుపేట సమీపంలోని గోగులపాడులో తలదాచుకుంటున్నట్లు తెలుసుకున్న ప్రత్యర్థులు1985 జులై 14న గోగులపాడు గ్రామంపై నాటుబాంబులతో దాడి చేసి, యాగంటి పెద హనుమయ్య, యాగంటి చిన హనుమయ్యలను గొడ్డళ్లతో నరికి చంపి, శవాలను ఎత్తుకుపోయారు. పలువురు బాంబుల దెబ్బలకు, కత్తిపోట్లకు గురయ్యారు. ఈ దాడిలో 70 మందికిపైగా పాల్గొన్నారు. దీంతో ఆగకుండా ఆ మరుసటి రోజు అడిగొప్పల గ్రామంలో బండ్ల వెంకట రాజయ్యను నరికి ముక్కలు చేసి సాగర్ కుడి కాల్వలో పడవేశారు.

అనంతరం 90వ దశకం చివర్లో పీపుల్స్‌వార్ ప్రవేశంతో ఆధిపత్య వర్గాలు, పీపుల్స్‌వార్ మిలిటెంట్లు, పోలీసులు, వార్ సానుభూతిపరులు ఒకరిపై ఒకరు మారణహోమం సాగించారు. సెప్టెంబర్ 1997లో గ్రామానికి చెందిన గాడిపర్తి నరసయ్యను మిలిటెంట్లు కాల్చిచంపారు. జులై 2002లో శ్రీలక్ష్మీఅమ్మవారి దేవస్థానం సమీపంలో క్లైమోర్‌మైన్స్ పేల్చటంతో నలుగురు గ్రేహౌండ్స్ పోలీసులు చనిపోయారు. అక్టోబర్ 2022లో మాజీ సర్పంచి యాగంటి వెంకటేశ్వర్లను మిలిటెంట్లు కాల్చిచంపారు. జనవరి 2003లో గ్రామ సమీపంలో మాచవరపు వెంకటేశ్వర్లు ఎన్‌కౌంటర్లో చనిపోయాడు. ఫిబ్రవరి 2003లో గ్రామానికి చెందిన మిలిటెంట్లు బత్తుల రామారావు, మామిడి కోటయ్యలో దావుపల్లి ఎన్‌కౌంటర్‌లో చనిపోయారు. మే 2003లో గ్రామానికి చెందిన నలబోతుల రామంజనేయులును మిలిటెంట్లు కాల్చిచంపారు. జూన్ 2003లో వార్ మిలిటెంట్ గంటెనపల్లి గురవయ్య గ్రామ సమీపంలో ఎన్‌కౌంటర్లో చనిపోయారు. జులై 2003న గ్రామానికి చెందిన డ్వాక్రా గ్రూప్ లీడర్ రాయపాటి అన్నమ్మను మిలిటెంట్లు కాల్చిచంపారు. ఆగస్టు 2005లో గ్రామంలో టిడిపి నాయకుడు గుట్టపల్లి సత్యంను మిలిటెంట్లు కాల్చిచంపారు. హత్యలే కాకుండా అనేక దాడులు, దేహశుద్ధిలు, గృహ దహనాలు జరిగాయి. ఆధిపత్య వర్గాలు, బడుగులు, పోలీసులు, నక్సలైట్లకు మధ్య దశాబ్దాలపాటు సాగిన సంఘర్షణలో ఈ గ్రామం రక్తంతో తడిసి ముద్దయింది. అనంతర పరిణామాల నేపథ్యంలో పీపుల్స్‌వార్ బలహీనపడటం, దశాబ్దాలుగా జరిగిన మారణ హోమంతో విసిగిన గ్రామ ప్రజలు శాంతియుతంగా జీవించసాగారు. మధ్యలో వివాహేతర సంబంధం కారణంగా ఒక హత్య జరిగ్గా ఆ తరువాత హత్యలేమీ జరగలేదు.

ఇన్నేళ్ల తర్వాత ఒకే పార్టీలో ఆధిపత్యం కోసం జంట హత్యలు జరటం గ్రామాన్ని కుదిపేసింది. ఈనెల 21 రాత్రి అన్నదమ్ములైన కొత్త శ్రీరామూర్తి, హనుమంతులను ప్రత్యర్థులు కొబ్బరి బొండల కత్తితో దారుణంగా నరికి చంపటంతో గ్రామంలో తిరిగి ఫ్యాక్షన్ పురుడు పోసుకుంటుందా అని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. గత మారణహోమాన్ని చూసిన వారు ఏమి జరుగుతుందోనని భయపడుతున్నారు. అత్యంత సున్నితమైన గ్రామంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు నివారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

- గొడ్డళ్లు, నాటుబాంబులు, తుపాకులతో ఎన్నో ప్రాణాలు బలి
- తాజా పరిణామాలతో జనంలో మళ్లీ ఫ్యాక్షన్ భయం

జమ్మలమడకలో టిడిపి-వైసిపి ఘర్షణ

ప్రజాశక్తి - మాచర్ల

అంజిరెడ్డి

హరినాథ్ రెడ్డి

మాచర్ల మండలం జమ్మలమడక గ్రామంలో గురువారం టిడిపి, వైసిపి వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. రైతు భరోసా కేంద్రం వద్ద టిడిపికి చెందిన దుర్గంపూడి అంజిరెడ్డి, గంటా నాగిరెడ్డి మధ్య బుధవారం తోపులాట జరిగింది. ఈ ఘటనలో గంటా నాగిరెడ్డి కింద పడిపోవడంతో, ఇరుపక్షాలను పోలీస్ స్టేషన్‌లో బైండోవర్ చేశారు. ఆ వివాదాన్ని పురస్కరించుకొని గంటా నాగిరెడ్డి తరపు బంధువులు వైసిపికి చెందిన గాదె హరినాథ్‌రెడ్డి మరికొందరు కలిసి గురువారం దుర్గంపూడి అంజిరెడ్డిపై దాడి చేశారు. ఈ దాడిలో దుర్గంపూడి అంజిరెడ్డి, గాదె హరినాథ్‌రెడ్డి గాయపడ్డారు. గాయపడిన వారిని మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్స అనంతరం జిల్లా కేంద్రానికి తరలించారు. మాచర్ల రూరల్ ఎస్సై సంధ్యారాణి కేసు నమోదు చేశారు.

పరిష్కరించుకున్నాం.. గెలిపిస్తాం..

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : వైసిపి రీజినల్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డిని సత్తెనపల్లి నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు, ఎంపిపిలు, ఎంపిటిసిలు తాడేపల్లిలో మంగళవారం కలిశారు.రాజుపాలెం మండల నాయకులు మర్రి సుబ్బారెడ్డిని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త గజ్జల సుధీర్ భార్గవ్‌రెడ్డి సస్పెండ్ చేయించారంటూ మాజీ మంత్రి అంబటి రాంబాబు అనుచర గ్రూపు అయిన పలువరు ఇటీవల రాజీనామాలు చేశారు. ఈ నేపథ్యంలో వైవి సబ్బారెడ్డిని నాయకులు కలవగా సమన్వయంతో కలిసి పనిచేయాలని, సుధీర్ భార్గవ్‌రెడ్డితో మాట్లాడి అందర్నీ కలుపుకొని వెళ్లాలని, విషయాలను పార్టీ అధినేత జగన్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పినట్లు తెలిసింది. దీనిపై నాయకులు ప్రకటన విడుదల చేశారు. చిన్నచిన్న సమస్యలను పరిష్కరించుకున్నామని, వచ్చే ఎన్నికల్లో సుధీర్‌భార్గవ్‌రెడ్డిని సత్తెనపల్లి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని ప్రకటనలో పేర్కొన్నారు.

ఖోఖో జట్లకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - నకరికల్లు : బుధవారం నుండి గుడివాడలో జరిగే రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొనే ఉమ్మడి గుంటూరు జిల్లా పురుషుల, మహిళల జట్లకు క్రీడా దుస్తులను పాపాబత్తుల పవన్ జ్ఞాపకార్థం కోటేశ్వరరావు అందజేశారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి పుల్లయ్య, అధ్యక్షులు వీరభద్రరెడ్డి, ట్రెజరర్ ఝాన్సీ, మాజీ కార్యదర్శి పి.రావు కిషోర్, పిఇటిలు, పి.వెంకయ్య, ఎం.వీరయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

త్రోబాల్ అంతర్ జిల్లా పోటీలకు సత్తెనపల్లి ఉపాధ్యాయినులు ఎంపిక

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ :అంతర్ జిల్లాల త్రోబాల్ పోటీలకు జట్టులో సత్తెనపల్లి మండలానికి చెందిన నలుగురు ఉపాధ్యాయినులు స్థానాన్ని దక్కించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయినులకు గతనెల 29న సత్తెనపల్లి జెడ్‌పి బాలికల ఉన్నత పాఠశాలలో పోటీలు నిర్వహించి మండల స్థాయి జట్టును ఎంపిక చేశారు. ఈనెల 16న గుడిపూడి జెడ్‌పి పాఠశాలలో డివిజన్ స్థాయి త్రో బాల్ టోర్నమెంట్లో బెల్లంకొండ, ముప్పాళ్ల, అమరావతి మండలాలను ఓడించి సత్తెనపల్లి మండల జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. మంగళవారం నరసరావుపేట మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో సత్తెనపల్లి మండల ఉపాధ్యాయినులు రన్నర్‌గా నిలిచారు. వచ్చేనెల 3న విజయవాడలో జరిగే అంతర్ జిల్లాల త్రో బాల్ పోటీల్లో సత్తెనపల్లి మండలానికి చెందిన సత్తెనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినులు జి.విజయకమల, షేక్ అక్కతరున్నీసా, షేక్ హజరా బి (కంకణాలపల్లి) జె.హిమ బిందు (డిడి పాలెం) జిల్లా జట్టులో స్థానం సంపాదించారు. జట్టు ఇన్‌ఛార్జిగా సత్తెనపల్లి జెడ్‌పి బాలికల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం. మాధవీలత కెప్టెన్‌గా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (సుగాలీ) పీడీ సిహెచ్ సుధారాణి వ్యవహరించారు.

28న యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి-పిడుగురాళ్ల : వినుకొండలో ఈనెల 28న జరిగే యుటిఎఫ్ పల్నాడు జిల్లా 4వ జిల్లా కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక మన్నెం పుల్లారెడ్డి జెడ్‌పి పాఠశాలలో ఆహ్వాన పత్రికలను మంగళవారం ఆవిష్కరించారు. పట్టణ కార్యదర్శి మరియదాసు మాట్లాడారు. జిల్లా గౌరవాధ్యక్షులు షేక్ ఖాసీం పీరా, నాయకులు జి.విజయసారధి, డి.శ్రీనివాసరావు, ఎస్.మరియదాసు, కెవిఎస్ఎన్ ప్రసాద్, జి.ప్రసాదరావు, బివి రమణా నాయక్, డి.సాయిబాబు పాల్గొన్నారు.

27న రగ్బీ జిల్లా జట్ల ఎంపికలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : పల్నాడు జిల్లా రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 27న అచ్చంపేట సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాలలో సబ్ జూనియర్ బాలబాలికల జిల్లా ఎంపికలు జరుగుతాయని పల్నాడు జిల్లా రబ్బీ అసోసియేషన్ కార్యదర్శి టి.డానియేల్ మంగళవారం తెలిపారు. 2010 నుండి 2012 మధ్య జన్మించిన వారు ఈ ఎంపికలకు అర్హులని తెలిపారు ఎంపికలకు హాజరయ్యేవారు ఆధార్ కార్డుతో హాజరు కావాలని, వివరాలకు టి.డానియల్: 9182774886కు సంప్రదించాలని సూచించారు.

సిఐటియు మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - అమరావతి :విశాఖపట్టణంలో ఈనెల 31 నుండి వచ్చేనెల 4 వరకు జరిగే సిఐటియు అఖిలభారత మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ వాల్‌పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు బి.సూరిబాబు మట్లాడారు. కె.రాంబాబు, జి.సతీష్, కె.ఏషియా, టి.సూరిబాబు, కె.మధు, టి.సుబ్బారావు, ఎస్.కె రఫీ, సయ్యద్ మెహదీన్ వలి పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టంపై వెనక్కు తగ్గకుంటే పెద్దఎత్తున ఉద్యమం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గ్రామీణ పేదల వలసలు నివారించి ఆర్థిక ఆసరాగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని, దీనిపై మోడీ ప్రభుత్వం వెనక్కు తగ్గకపోతే ఉపాధి కూలీలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.ఆంజనేయులు నాయక్ అన్నారు. నరసరావుపేట పట్టణంలోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో సిపిఎం నరసరావుపేట మండల కార్యదర్శి డి.శివకుమారి అధ్యక్షతన మంగళవారం రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ కేంద్రం కొత్తగా తెచ్చిన వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అండ్ ఆజీవిక మిషన్ బిల్లు తక్షణమే వెనక్కు తీసుకోవాలన్నారు. ఈ చట్టంతో ఉపాధి కూలీలకు ఒరిగిందేమీ లేదని వేతనాలు పెరుగుదల, పనిదినాలు పెంపు లేదని సగటు వేతనం రూ.240కు తగ్గించారని వివరించారు. సిపిఎం సీనియర్ నాయకులు కె.రామారావు, సిపిఎం పట్టణ కార్యదర్శి షేక్. సిలార్ మసూద్, ఎంసిపిఐయు నాయకులు రెడ్ బాషా, గిరిజన సంఘం నాయకులు కోటా నాయక్ వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలకు 40 శాతం వాటా పథకానికి కేటాయించాలని నూతన నిబంధనలతో పూర్తిగా నిర్వీర్యం చేసే కుట్రలా ఉందన్నారు. 90 శాతం కేంద్ర ప్రభుత్వం వహిస్తున్న తరుణంలోనే ఉపాధి కూలీలకు పూర్తిగా భరోసా ఇవ్వని నేపథ్యంలో 60:40 శాతం వాటాలుగా అమలు చేస్తే రాష్ట్ర ప్రభుత్వాలపై భారం పడి పథకం ఎత్తివేసే ప్రమాదం ఉందని చెప్పారు. ఉపాధి చట్టం రక్షణ కోసం సాగే ఉద్యమాలకు వామపక్షాలు పూర్తి అండగా ఉంటాయని నాయకులు ఉద్ఘాటించారు.

ప్రజాశక్తి - యడ్లపాడు

స్థానిక పిఆర్ విజ్ఞాన కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కె.రోశయ్య అధ్యక్షత వహించారు. ఎన్.కాళిదాసు, పి.సాంబశివరావు, ఎస్.బాబు, కె.రాజేశ్, కె.వెంకమ్మ, సిహెచ్.గురుస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రం తెచ్చిన నూతన పథకం ప్రతులను దహనం చేశారు.

కలెక్టరేట్ ఎదుట 104 ఉద్యోగుల ధర్నా

భవ్య హెల్త్‌కేర్ సర్వీస్ సంస్థ అన్యాయాలపై నిరసన

ప్రజాశక్తి-గుంటూరు

భవ్య హెల్త్‌కేర్ సర్వీస్ సంస్థ 104ఉద్యోగులకు చేస్తున్న అన్యాయాన్ని నిరశిస్తూ మంగళవారం గుంటూరు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఉద్యోగులు సామూహిక సెలవులు పెట్టి నిరసనలో పాల్గొన్నారు. ధర్నాకు యూనియన్ గౌరవాధ్యక్షులు బి.లక్ష్మణరావు, ఎల్ఐసి నాయకులు వి.వి.కె.సురేష్, ఎం.రాజేశ్వరరావు, 108 ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బాబు, వై.శివశంకర్ మద్దతు తెలిపారు. ఏపి 104 మొబైల్ మెడికల్ యూనిట్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు బి.లక్ష్మణరావు మాట్లాడుతూ 104 ఉద్యోగులకు తగ్గించిన వేతనాలు, రద్దు చేసిన క్యాజువల్ లీవులు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులపై భవ్య యజమాని వేధింపులు అరికట్టాలని, రాష్ట్ర కార్యదర్శి చాట్ల రాంబాబుకు ఇచ్చిన సస్పెన్షన్ ఉత్తర్వులను రద్దు చేయాలన్నారు. ఇప్పటివరకు ఏ సంస్థ కూడా పే స్లిప్పులు ఇవ్వకుండా లేదని, ప్రస్తుత భవ్య హెల్త్‌కేర్ మాత్రం ఇవ్వట్లేదన్నారు. ఐదేళ్లు దాటిన డ్రైవర్లకు స్లాబ్ వేతనాలు చెల్లించాలని,డిఈవోలకు డ్యూటీలను విధించకుండా జీవో ప్రకారం రూ.18500లు వేతనాలు చెల్లించాలన్నారు. ప్రజలకు అవసరమైన అత్యవసర మందులు 104 వాహనంలో అందుబాటులో ఉంచాలన్నారు. ఎల్ఐసి నాయకులు వివికె.సురేష్, 108 ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బాబు, వై.శివశంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా వైద్యం ప్రజలకు ఉచితంగా అందించడంలో వెనుకబడి ఉందని, భవ్య యాజమాన్యం ఉద్యోగుల పట్ల వ్యవహరిస్తున్న తీరు సరికాదన్నారు. ఉద్యోగుల ఆందోళనలకు పూర్తి బాధ్యత భవ్య యాజమాన్యానిదే అని అన్నారు. యూనియన్ నాయకులతో యాజమాన్యం చర్చించి సమస్యను పరిష్కరించాలన్నారు. ధర్నా అనంతరం డిఆర్ఓ ఖాజావలికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోరంట్ల సురేష్‌కుమార్, శ్రీహర్ష, కోశాధికారి ఐ.నాగులు, నాయకులు సుధా, ఏడుకొండలు, సత్యరాజ్, బాలకష్ణ, జి.సుబ్బారావు, శంకర్, విజయ్, సాయిరాం, వెంకట్రావు, హరి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నాలో పాల్గొన్న ఉద్యోగులు

పండుగ పూట పస్తులా..? రోడ్డెక్కిన కార్మికులు

ప్రజాశక్తి - ఫిరంగిపురం

రాష్ట్రమంతా క్రిస్మస్ సంబరాల్లో మునిగి తేలుతుంటే, ఫిరంగిపురం గ్రామ పంచాయతీ కార్మికులు మాత్రం కన్నీటితో రోడ్డెక్కారు. గత ఆరు నెలలుగా జీతాలు అందక, పండుగ పూట కుటుంబ సభ్యులకు కనీసం కొత్త బట్టలు, పిండి వంటలు కూడా ఏర్పాటు చేయలేక దిక్కుతోచని స్థితిలో పడ్డామని వారు తెలిపారు. ఈ దయనీయ పరిస్థితులకు నిరసనగా మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట దాదాపు 50 మంది పారిశుధ్య కార్మికులు 'ఆకలి పోరు' బాట పట్టారు. జీతాల గురించి అధికారులను నిలదీస్తే.. "ఇంటి పన్నులు వసూలయ్యాకే ఇస్తాం" అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలల క్రితమే సమ్మె నోటీసు ఇచ్చినా అధికారులు కనీసం స్పందించలేదని వారు మండిపడ్డారు. ఏడాదిలో వచ్చే అతిపెద్ద పండుగనైనా సంతోషంగా జరుపుకోలేని స్థితిలో ఉన్నామని, బకాయిలు మొత్తం చెల్లించేవరకు ఈ నిరసన దీక్ష విరమించేది లేదని కార్మికులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల అధ్యక్షులు రామారావు, యూనియన్ నాయకులు ఇబ్రహీం, రాజేశ్వరావు, శ్రవణ్, సిఐటియు మండల నాయకులు మస్తాన్ వలి మరియు ఇతర కార్మికులు పాల్గొన్నారు.

సచివాలయ అడ్మిన్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

పాతమంగళగిరిలో ప్రజాసమస్యలను పరిష్కరించాలని

సిపిఎం సంతకాల సేకరణ

ప్రజాశక్తి - మంగళగిరి

పాత మంగళగిరిలో నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం సిపిఎం పాత మంగళగిరి శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి సంతకాలను సేకరించారు. అనంతరం 14వ వార్డు సచివాలయ అడ్మిన్‌కు వినతి పత్రం అందజేశారు. బైపాస్ రోడ్డు నుండి హుస్సేన్ కట్ వరకు స్పీడ్ బ్రేకర్లు వేయాలని, వాటర్ పైపులైన్లు వేసినప్పుడు పగలగొట్టిన రోడ్లకు మరమ్మతులు చేయాలని, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ సంతకాలను సేకరించారు. ఈ సమస్యలను కార్పొరేషన్ అధికారులు పరిష్కరించాలని సచివాలయ అడ్మిన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పాత మంగళగిరి శాఖ కార్యదర్శి ఎం చలపతిరావు, స్థానిక సిపిఎం సభ్యులు ఎం రాంబాబు, ఎస్ కోటేశ్వరరావు, ఏ సాంబశివరావు, కే నాగబాబు, యు సోమేశ్వరరావు, రాజనాల తదితరులు పాల్గొన్నారు.

ఐదవ రోజుకు ఎం.బుక్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి - మంగళగిరి : తాడేపల్లి ఎం బుక్ కార్మికులను నైట్ డ్యూటీలో కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఏపీ

మంగళగిరి కార్పొరేషన్ కార్యాలయం ఎదుట కార్మికుల నిరసన

మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళగిరి కార్పొరేషన్ కార్యాలయం ఎదుట జరుగుతున్న నిరసన దీక్ష కార్యక్రమం మంగళవారం నాటికి ఐదవ రోజుకు చేరింది. సిఐటియు నాయకులు బి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎం బుక్ కార్మికు లను పగలు డ్యూటీలకు రావాలని కాంట్రాక్టర్ల ఒత్తిడి తీసుకురావడం దారుణమైన అన్నారు. దీనివలన కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. వెంటనే కార్పొరేషన్ అధికారులు స్పందించి నైట్ డ్యూటీ లను కొనసాగించాలని కోరారు. నాలుగు సంవత్సరాల క్రితం చేసుకున్న ఒప్పం దాన్ని అమలు చేయాలని కోరారు. పగలు డ్యూటీలు చేస్తే మాత్రం 21 వేల రూపాయలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జయమ్మ, కనకదుర్గ, పార్వతి, వాసంతికుమారి పాల్గొన్నారు.

దాడికి నిరసనగా మున్సిపల్ ఉద్యోగుల పెన్‌డౌన్

ప్రజాశక్తి - తెనాలి : మున్సిపల్ ఉద్యోగిపై దాడిని ఆంధ్రా పారిస్ మున్సిపల్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. దాడిని ఖండిస్తూ మంగళవారం నల్ల బ్యాడ్జీలతో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. వివరాలలోకి వెళితే మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగం చైర్మన్ కె వెంకట్రామయ్య విధి నిర్వహణలో భాగంగా సిబ్బందితో కలిసి ఫ్లెక్సీల తొలగింపును చేపట్టారు. ఈ క్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ కుర్రా సుజాత తనయుడు మున్సిపల్ సిబ్బందితో వాగ్వాదానికి దిగాడు. కొంత సమయం ఇచ్చి ఆలోగా ఫ్లెక్సీలు తొలగించాలని సిబ్బంది వెనుతిరిగారు. ఇంతలో కౌన్సిలర్ సుజాత భర్త కుర్ర శ్రీనివాసరావు సిబ్బంది వద్దకు చేరుకొని గొడవకు దిగారు. వెంకట్రామయ్య పై విచక్షణారహితంగా దాడి చేశారు. కార్యాలయానికి చేరుకున్న సిబ్బంది, అసోసియేషన్ బృందంతో కలిసి చైర్పర్సన్ కు ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా, అప్పటికే అక్కడ ఉన్న కౌన్సిలర్ సుజాత మరల వెంకట్రామయ్య పై చేయి చేసుకునేందుకు ప్రయత్నించారని సిబ్బంది చెప్పారు. జరిగిన ఘటనపై వెంకట్రామయ్య పోలీసులకు ఫిర్యాదు చేయగా, అసోసియేషన్ తరపునుంచి చైర్ పర్సన్ జె రామ అప్పలనాయుడును కలిసి, దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని లిఖితపూర్వకంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఏసిపి వాణి, మున్సిపల్ మేనేజర్ విల్సన్ జయకర్, అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విధులు నిర్వహిస్తామని, వ్యక్తిగతంగా ఎవరిపైన సిబ్బందికి ద్వేషం ఉండదని చెప్పారు. సిబ్బంది నుంచి ఇబ్బందికర పరిస్థితి ఎదురైతే అధికారులకు ఫిర్యాదు చేయాలి కానీ, దాడి చేయడం ఏమిటని ప్రశ్నించారు. దాడికి నిరసనగా పెన్డౌన్ చేపట్టినట్లు చెప్పారు. ప్రజా ప్రతినిధి భర్త ఇలా వ్యవహరిస్తే అధికారులు విధులు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. ఇలాంటి చర్యలు పునరావ తం కాకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో ఆర్ఓ రాంప్రసాద్, జె టి ఓ ప్రసాద్, వివిధ విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

ఎమ్మెల్యే నసీర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

108 ఉద్యోగులందరికీ రూ.4 వేలు ఇవ్వాలి

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ముఖ్యమంత్రి 108 ఉద్యోగులకు అదనంగా ప్రకటించిన రూ.4వేలు ప్రతి ఒక్క ఉద్యోగికి చెల్లించాలని కోరుతూ 108 అంబులెన్స్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు మంగళవారం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్‌ను ఆయన కార్యాలయంలో కలిసి అదనపు వేతనంతోపాటు, ఇతర సమస్యలపై వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాబు, వై.శివశంకర్ మాట్లాడుతూ పలుమార్లు భవ్య యాజమాన్యం, ప్రభుత్వ అధికారులకు సమస్యలపై వినతి పత్రం ఇచ్చినా స్పందించలేదన్నారు. ఈనెల 25వ తేదీ వరకూ వేచి చూసి, అప్పటికీ సమస్యను పరిష్కరించని పక్షంలో 26వ తేదీ నుండి సమ్మె నోటీసు అందించనున్నట్లు తెలిపారు. 108 అంబులెన్స్ సర్వీస్‌లో ఉద్యోగులుగా పనిచేస్తున్న ఈఎంటి, పైలెట్‌లకు 2014లో సిఎం చంద్రబాబునాయుడు జిఒ 49 ద్వారా ప్రతి ఉద్యోగికి, ప్రతినెల రూ. 4 వేలు అదనంగా చెల్లించే విధంగా ఆదేశాలు ఇచ్చి అమలు చేశారని, 2019లో ఏర్పడిన ప్రభుత్వం సదరు జిఒను అమలు చేయకలేదన్నారు. తర్వాత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో జిఒ 49 అమలు చేస్తామని నిర్ణయం తీసుకున్నారని, కానీ అమలుకు నోచుకోలేదన్నారు. ప్రభుత్వం భవ్య మెడికల్ సర్వీసెస్‌తో చేసుకున్న ఒప్పందం ప్రకారం ఈపిఎఫ్ఒ యాజమాన్య వాటాను యాజమాన్యమే చెల్లించాలని, కానీ అమలు కావట్లేదన్నారు. గత సర్వీస్ ప్రొవైడర్ అయిన అరబిందో సంస్థ ఉద్యోగులకు నేటికీ ఫుల్ అండ్ ఫైనల్ సెటిల్మెంట్ చెయ్యకపోవడం వలన ఉద్యోగులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న తదితర సమస్యలపై ప్రభుత్వం స్పందించిన ఎడల భవిష్యత్‌లో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని చెప్పారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు షేక్ హసన్, బి యెహోషువ, హసన్ కమల్, బాజీ, రాజ్ కుమార్, హరి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ రాజధానంటూ.. లక్షల ఎకరాలా..?

అవసరానికి మించి భూములు తీసుకుంటే ప్రత్యక్ష కార్యాచరణ

సిపిఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావు

గుంటూరు నుండి తుళ్లూరు వరకు బైకు ర్యాలీ

ప్రజాశక్తి - తుళ్లూరు

50 వేల ఎకరాలతో అమరావతి మున్సిపాలిటీగా మాత్రమే ఉంటుందని చెబుతున్న ప్రభుత్వానికి ప్రపంచ రాజధానికి ఎన్ని లక్షల ఎకరాలు కావాలి..? గుంటూరు జిల్లా సరిపోతుందా.. అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావు ప్రశ్నించారు. లక్షో, రెండు లక్షల ఎకరాలో కావాలని చంద్రబాబు కొత్త రాగం ఆలపిస్తున్నారని, ఇది చాలా ప్రమాదకరమన్నారు. సిపిఐ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు గుంటూరు నుంచి తుళ్లూరు వరకు మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. తుళ్లూరు గ్రంథాలయం సెంటర్లో ముప్పాళ్ల మాట్లాడుతు 33 వేల ఎకరాలలో ప్రపంచ స్థాయి రాజధాని నిర్మిస్తామని చెప్పిన మాట తప్పి మాట్లాడటం రైతులను దగా, మోసం చేయడమే నని అన్నారు. కార్పొరేట్లకు ఊడిగం చేసేందుకు భూ బ్యాంక్ ఏర్పాటు చేసుకొని మొదటి విడత, ఐదో విడత అంటూ సత్తెనపల్లి వరకు భూములు తీసుకోవాలని ప్రభుత్వం చూస్తోందని మండిపడ్డారు. ఎంతో ప్రేమగా 33 వేల ఎకరాలు ఇచ్చిన రైతులు, వారి పిల్లలే శపించే ప్రమాదాన్ని చంద్రబాబు గుర్తించాలన్నారు. భూములిచ్చిన రైతుల ఆకాంక్షలను నెరవేర్చకుండా మరో చోట భూములు తీసుకొని ఆ ప్రాంత రైతుల బిడ్డలను అనాథలకు చేయొద్దని అన్నారు. రైతుల నుంచి భూములు తీసుకొని కార్పొరేట్లకు కట్టబెట్టడం లాంటి సంకేతాలు రావడం రాష్ట్ర ప్రయోజనాలకు మంచిది కాదన్నారు. అవసరమైన మేరకు కాకుండా అదనపు భూములు తీసుకుంటే సిపిఐ ప్రత్యక్ష పోరాటానికి దిగుతుందని హెచ్చరించారు. రాజధాని సమస్యల పరిష్కారం బాధ్యత లను కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ కు అప్పజెప్పాక కొన్ని సమస్యలకు అంతో ఇంతో పరిష్కారం లభిస్తోందని చెప్పారు. రైతుల నుంచి భూములు తీసుకునేటప్పుడు గ్రామగ్రామాన తిరిగిన మంత్రి నారాయణ వీధి పోట్లు, జరీబు భూములు తదితర సమస్యలను ఏళ్లుగా పరిష్కరించకుండా నిద్రపోయారా.. అని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మాల్యాద్రి, పచ్చల సాంబశివరావు, ముప్పాళ్ల శంకరరావు, కాబోతు ఈశ్వరరావు, గుర్రంకొండ సత్యానందం పాల్గొన్నారు. తాడికొండ ప్రచార కార్యక్రమంలో నాయకులు సిపిఐ గుంటూరు నగర కార్యదర్శి అరుణ్ కుమార్, జంగాల చైతన్య, ఆరేటి రామారావు, ముప్పాళ్ళ శివశంకరరావు ,పచ్చల సాంబశివరావు పాల్గొన్నారు.

తాడేపల్లి ర్యాలీలో మాట్లాడుతున్న ముప్పాళ్ల

తాడేపల్లి : సిపిఐ శత వార్షికోత్సవాల సందర్భంగా సిపిఐ నిర్వహించిన బైక్ ర్యాలీ మంగళవారం సాయంత్రం పెనుమాక, ఉండవల్లి చేరుకుంది. ఈ ర్యాలీలో పాల్గొన్న సిపిఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ సిపిఐ పార్టీ శత వార్షికోత్సవాల సదర్భంగా గుంటూరు జిల్లాస్థాయిలో డిశంబరు 23, 24, 26 తేదీలలో జిల్లావ్యాప్తంగా 100 బైక్‌లతో బైక్ ర్యాలీలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. బైక్ ర్యాలీలో సిపిఐ గుంటూరు జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి, నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్, మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, తాడేపల్లి ప్రాంత కార్యదర్శి కంచర్ల కాశయ్య, సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో జూదరులు

జూదరుల అరెస్టు

ప్రజాశక్తి - యడ్లపాడు

ఎడ్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండవీడు రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో అక్రమంగా జూదం నిర్వహిస్తున్నారని నమ్మదగిన సమాచారం అందడంతో పోలీసు అధికారులు ప్రత్యేక బ అందంతో దాడి నిర్వహించారు. దాడి సందర్భంగా అక్కడ అక్రమ జూదంలో పాల్గొంటున్న ఏడుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి జూదానికి ఉపయోగిస్తున్న రూ.16,800/- నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి, తదుపరి దర్యాప్తు కొనసాగుతున్నది. ప్రజా శాంతి భద్రతలకు భంగం కలిగించే అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, జూదం వంటి నేరాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

గురుకుల విద్యార్థులకు చలి కోట్లు పంపిణీ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండలం రామక అషా?పురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహం హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో తల్లిదండ్రులు లేని విద్యార్థినిలకు లిచలిలి కోట్లు మంగళవారం పంపిణీ చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ శైలజ మాట్లాడుతూ సమాజంలో గుర్తింపు హోదా ఉన్నత స్థితి చదువు ద్వారా మాత్రమే వస్తుందని అన్నారు. హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు, సభ్యులు అక్షయ్, కొండ, శ్రీలత, ఉపాధ్యాయిని బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

అధిష్టానం దృష్టికి సత్తెనపల్లి పరిణామాలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లిలో జరుగుతున్న పరిణామాలను అధిష్టానం గమనిస్తుందని వైసిపి రాష్ట్ర మీడియా ప్యానల్ లిస్ట్ మెంబర్ చిట్టా విజయభాస్కర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని రాజుపాలెం మండలం గణపవరం మాజీ సర్పంచ్ మర్రి సుబ్బారెడ్డిని అధిష్టానం సస్పెండ్ చేసిందని చెప్పారు. అధిష్టానం తీసుకున్న నిర్ణయానికి అందరూ కటు ట్టబడి ఉండాల్సిందే అన్నారు. అధిష్టానం దిద్దుబాటు చర్యలు తీసుకొని అందరినీ సమన్వయం చేస్తుందని అన్నారు.

మాట్లాడుతున్న రోటరీ సభ్యులు

సర్వైకల్ క్యాన్సర్‌పై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం నరసరావుపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో హెచ్.పి.వి వ్యాక్సిన్ ఫర్ సర్వైకల్ క్యాన్సర్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లిఖిత సూపర్ స్పెషాలిటీ వైద్యశాల డాక్టర్ మేకల సునీత విచ్చేసి బాలికల ఆరోగ్య సమస్యలపై, విద్యార్థినుల సందేహాలను నివ అత్తి చేశారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట రోటరీ క్లబ్ అధ్యక్షులు షేక్. కరీం మొహిద్దిన్, పి.డి.జి. తాళ్ల రాజశేఖర్ రెడ్డి, రోటరీ క్లబ్ డైరెక్టర్స్ ఎస్.కె. జిలాని మాలిక్, పాశం కృష్ణారావు, జమ్ముల రాధాకృష్ణ, మురారి శెట్టి వెంకటేశ్వరరావు, మేళ్లచెరువు సుమిత్ర కుమార్, లింగ ఆంజనేయులు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు షేక్. మౌలాబి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

104 ఉద్యోగులపై యాజమాన్యం వేధింపులు ఆపాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 104 ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నరసరావుపేట గాంధీ పార్క్ ధర్నా చౌక్ వద్ద ధర్నా చేపట్టారు. ధర్నాకు సంఘీభావం తెలిపిన సిఐటియు పల్నాడు ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ ఆరోగ్య విభాగంలో తక్కువ వేతనాలతో విశేష సేవలు అందిస్తున్న 104 ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి జీతానికి సంబంధించి పే స్లిప్ ఇవ్వాలన్నారు. జీతాలు పెంచక పోగా తగ్గించడం ఏంటని ప్రశ్నించారు. ఎవరైనా ఉద్యోగులు వారి సమస్యలపై ప్రశ్నిస్తే వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా నిరసన చేపట్టామని యూనియన్ జిల్లా అధ్యక్షులు డి.కోటిరెడ్డి అన్నారు. జిల్లాలో ఉన్న 104 ఉద్యోగులను వేధిస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పక్షంలో ఉన్నప్పుడు అధికారం లోకి రాగానే 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదన్నారు. కనీస వేతనాలు అమలు చేయాలని, క్యాజువల్స్ సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 104 వాహనాల ద్వారా గ్రామీణ ప్రజలకు సేవలు అందిస్తున్నామని అయినా చిన్న చూపు ఎందుకన్నారు. తక్షణమే తమ సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలన్నారు. సిఐటియు నాయకులు జి.మల్లీశ్వరి, సిలార్ మసూద్, కామినేని రామారావు, మస్తాన్ వలి తదితరులు మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సిబ్బందిని పెంచాల్సి ఉండగా సిబ్బందిని కుదించి పని భారం పెంచడం తగదన్నారు. అనంతరం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.

ఉద్యోగులకు మద్దతు తెలుపుతున్న సిఐటియు నాయకులు

నాతాని సురేఖకు పిహెచ్‌డి ప్రదానం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట కృష్ణవేణి డిగ్రీ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి (హెచ్ఓడి) నాతాని సురేఖకి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పి.హెచ్.డి) డిగ్రీ లభించింది. ఆమె ఇంటెలిజెంట్ పార్కిన్సన్స్ డిసీజ్ డయాగ్నోసిస్ యూజింగ్ మల్టీమోడల్ డేటా అండ్ డీప్ లెర్నింగ్ టెక్నిక్యూస్ అనే శీర్షికతో పరిశోధనా గ్రంధాన్ని ప్రొఫెసర్ ఆర్. శివ రామ ప్రసాద్ మార్గదర్శకత్వంలో సమర్పించారు. పరిశీలకుల సిఫారసుల మేరకు, అచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో పరిశోధన చేసినందుకు పీహెచ్.డి డిగ్రీ ప్రదానం చేశారు.

డాక్టర్ సురేఖను సత్కరిస్తున్న నాతాని వెంకటేశ్వర్లు

ఈ సందర్భంగా మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల డైరెక్టర్ కె. నాసరయ్య, ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది డాక్టర్ నాతాని సురేఖని అభినందించారు.

పేదలకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల మండలంలోని సమర్పణ చర్చి, హెల్పింగ్ హ్యాండ్ వారి సహకారంతో 150 మంది దీర్ఘకాలిక వ్యాధిగస్తులకు, చిన్న పిల్లలకు ఉచితంగా దుస్తులు, పౌష్టిక ఆహారం మంగళవారం పంపిణీ చేశారు. పల్నాడు జిల్లా దిశా క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జానీ బాషా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎఆర్‌టి మందులు వాడాలని, మంచి పౌష్టిక ఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు. చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీరామ్ శ్రీనివాస్, డి.ఆర్.పి వాసుదేవరావు, ఐసిటిసి కౌన్సిలర్ శ్రీనివాసరావు, టిబి ఎస్.టి.ఎస్ మోహన్, షడ్రక్, జాన్ వాసు, అనిల్, లింక్ వర్కర్స్ , రీడ్స్ టి.ఐ,రీడ్స్ సి. ఎస్. సి.2.0 సిబ్బంది పాల్గొన్నారు.

ప్రేమ క్షమ, సత్యానికి నిదర్శనం క్రీస్తు : ఫాదర్ గోవిందు

విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి - రెంటచింతల

క్రీస్తు మనకు ప్రేమ క్షమ, సత్యం అనే విలువలు నేర్పారని, మనం ప్రతిరోజు ఆయన బోధనలను జీవితంలో ఆచరించాలి సెయింట్ జోసఫ్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ గోవిందు బాలస్వామి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన రెంటచింతలలోని పాఠశాల ఆడిటోరియంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి క్రిస్మస్ ప్రపంచ పండగని పేర్కొన్నారు. యేసు జన్మించిన పశువుల పాక ప్రధాన ఆకర్షణగా నిలిచింది. విద్యార్థుల చేత క్రీస్తు జన్మ వ అత్తాంతాన్ని గురించి వేసిన నాటకం ఎంతో అలరించింది. విద్యావేత్త నారాయణపురం శ్రీనివాసరావు జీసస్ గొప్పతనాన్ని గురించి బ్రోచర్‌ను ఈ కార్యక్రమంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో హెచ్ఎం దుర్గాప్రసాద్, వి.శ్రీనివాసరావు, ఎం.ప్రవీణ్ కుమార్, ఎం.రాంబాబు, శేషు సాయి, ఫాతిమా మర్రెడ్డి, టి.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు విజ్ఞాన యాత్ర

ప్రజాశక్తి - పెదకూరపాడు

పెదకూరపాడు మండలంలోని ఖమ్మంపాడు పెదకూరపాడు గ్రామానికి చెందిన రైతులను ఆత్మ సహకారంతో పెదకూరపాడు మండల వ్యవసాయ శాఖ అధికారి డి.కృష్ణయ్య ఆధ్వర్యంలో రైతులకు విజ్ఞాన యాత్రను మంగళవారం ఏర్పాటు చేశారు. మంగళవారం పెదకూరపాడు నుండి లాం ప్రాంతీయ పరిశోధనా కేంద్రానికి రైతులను తీసుకెళ్లారు. నూతన వంగడాల గురించి శాస్త్రవేత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు శ్రీలత, సతీష్ వర్మ, నాగేందర్ రెడ్డి, సునీత వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

ప్రజాశక్తి - బెల్లంకొండ

మండల పరిధిలోని పలు ఎరువుల దుకాణాలను వ్యవసాయ శాఖ అధికారి అమల కుమారి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎరువుల డీలర్లందరూ రికార్డులను సరిగా నిర్వహించాలని అనుమతులు లేకుండా ఎరువుల అమ్మకాలు కొనసాగించరాదని, ఎమ్మార్పీ ధరలకంటే ఎక్కువ విక్రయించకూడదని, అలా నిర్వహించి నేలడా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పాఠశాల అభివృద్ధికి దాతల సాయం

ప్రజాశక్తి - బెల్లంకొండ

మండలంలోని పాపాయపాలెం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలు అబివృద్ధి పనులకు గ్రామానికి చెందిన దాతలు ఆర్థిక చేయూతని అందించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రఘుబాబు మంగళవారం తెలిపారు. గ్రామానికి చెందిన కొప్పుల శ్రీరామిరెడ్డి ,కొప్పుల పుల్లారెడ్డి పాఠశాలలో రెండవ అంతస్తుకు విద్యార్థుల రక్షణ కొరకు 1.54 లక్షలతో ఇనుప గ్రిల్స్ నిర్మించినట్లు తెలిపారు. అదేవిధంగా పాఠశాల గది నిర్మాణానికి లక్ష రూపాయలు అందించినట్లు తెలిపారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు

100 రోజులు ప్రణాళిక అమలు చేయాలి

ప్రజాశక్తి - వెల్దుర్తి

టెన్త్ విద్యార్థులకు 100 రోజుల ప్రణాళికను ఖచ్చితంగా అమలు చేయాలని మండల విద్యాశాఖ అధికారి ఎండీ ఖాసీం తెలిపారు. మంగళవారం ఆయన సిరిగిరిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు.

హోంగార్డు శ్రీధర్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - పెదకూరపాడు

పోలీస్ శాఖలో హోంగార్డుల సేవలు కీలకమని సత్తనపల్లి డిఎస్‌పి హనుమంతరావు అన్నారు. మంగళవారం పెదకూరపాడు పోలీస్ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి అత్యంత ప్రతిభ చూపిన హోంగార్డు అందె శ్రీధర్‌కు క్రోసూరు సిఐ ప్రత్తిపాటి సురేష్ తో కలిసి ప్రశంసా పత్రం అందించారు.. విధి నిర్వహణలో నీతి నిజాయితీతో అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహించి శ్రీధర్ అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్లో రికార్డులను తనిఖీ చేశారు. నిత్యం క్రమశిక్షణతో మెలుగుతూ పోలీసుల ప్రతిష్టను పెంచేలా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.

పంటల సాగుపై రైతులకు శిక్షణ

ప్రజాశక్తి - యడ్లపాడు

ఆత్మ సహకారంతో స్థానిక రైతు సేవా కేంద్రంలో వివిధ రకాల పంటల సాగుపై రైతులకు మంగళవారం శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏ హరి ప్రసాద్ గారు మాట్లాడుతూ ప్రస్తుత రబి సీజన్లో సాగులో ఉన్న ప్రధాన పంటలైన శపగ. మొక్కజన్న పంటలలో రైతులు చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలు మరియు యాజమాన్య పద్ధతుల గురించి వివరించడం ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏ హరిప్రసాద్ గారితో పాటు వ్యవసాయ విస్తరణ అధికారి జీవుల నాయక్, గ్రామ వ్యవసాయ సహాయకులు అనుపమ, బిలాల్ మరియు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

క్రీస్తు బోధనలు ఆచరణీయం

ప్రజాశక్తి - సత్తెనపల్లిటౌన్

యేసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆచరణనియం అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చుక్క చంద్రపాల్ అన్నారు. మంగళవారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో పట్టణ పార్టీ అధ్యక్షులు , సీనియర్ న్యాయవాది దాసరి జ్ఞాన్ రాజ్ పాల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రశంగించారు. సీయోను లూదరన్ చర్చి ఫాస్టర్ పి.స్వరూప్ కుమార్ మాట్లాడారు. అనంతరం సెమీ క్రిస్మస్ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పీసిసి కార్యదర్శి ఎం.వేదాద్రి, షేక్ చాంద్ బాషా, లోక్ జనశక్తి పార్టీ నాయకులు జె.విజయ్ కుమార్, జె.పాల్ రాజ్, షేక్ అజూమ్, మృత్యుంజయరావు, ప్రసాద్, జ. లక్ష్మీనారాయణ, న్యాయవాది కె.దేవానందం తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర వ్యవసాయ విధానాలపై అవగాహన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

భూమి, నీరు, సహజ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవటమే సమగ్ర వ్యవసాయ విధానాల ప్రధాన లక్ష్యమని పల్నాడు జిల్లా ప్రకృతి వ్యవసాయ శాఖ ప్రాజెక్ట్ మేనేజర్ కె.అమల కుమారి పేర్కొన్నారు. నాదెండ్ల మండలం ఇర్లపాడు గ్రామ పంచాయితీ కార్యాలయంలో మంగళవారం రైతులకు పూర్వ అభ్యాస గుర్తింపు శిక్షణ కార్యక్రమంలో భాగంగా సమగ్ర వ్యవసాయ విధానాలు మరియు సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా శిక్షణా కేంద్రం వ్యవసాయ అధికారి ఎం.అరుణ మాట్లాడుతూ దుక్కిలో వేపపిండి వినియోగం వల్ల నేల ద్వారా వ్యాప్తి చెందే తెగుళ్లను, నేలలో కోశస్థ దశలో ఉన్న పురుగులను నియంత్రించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సాయి బాబు, గ్రామ నాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సాగి శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మంగళవారం పరిశీలించారు. 1882 నిర్మితమైన కార్యాలయాన్ని దాదాపు 140 సంవత్సరాల తరువాత ఇటీవల దాతల చొరవతో తహశీల్దార్ ఆధునీకరించిన సంగతి తెలిసిందే. కొత్త హంగులతో రూపుదిద్దుకున్న కార్యాలయంలో వెయిటింగ్ హాల్, కాన్ఫరెన్స్ హాల్, సిబ్బంది క్యాబిన్స్, రికార్డు రూమ్, ఫోటో ఎగ్జిబిషన్ను ఆమె ఆసక్తిగా తిలకించారు. గ్రామ రెవెన్యూ అధికారుల భవనంపై భాగంలో నిర్మాణంలో ఉన్న అతిథి గృహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా 2024 ఆగస్టులో తహశీల్దార్గా బాధ్యతలు స్వీకరించిన కె.వి.గోపాలకృష్ణ ఇప్పటివరకు పరిష్కరించిన సమస్యలు, నూతనంగా తీసుకువచ్చిన సంస్కరణలు, కార్యాలయం అభివృద్ధి తదితర అంశాలతో తయారుచేసిన ప్రత్యేక నివేదికను పరిశీలించి ఆమె ఆయనను అభినందించారు.

తాహశీల్దార్ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

జిల్లా వైద్యశాలలో ఆకస్మిక తనిఖీ

తెనాలి జిల్లా వైద్యశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి ప్రాంగణంలోని తల్లి పిల్లల విభాగాన్ని పరిశీలించిన ఆమె పలువురు రోగులు, సందర్శకులతో మాట్లాడారు. పిల్లలకు వేయించాల్సిన టీకాలను తెలియజేస్తూ ఇచ్చిన కార్డును ఆమె పరిశీలించారు. వాక్సినేషన్పై వారికున్న అవగాహనను తెలుసుకున్నారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో శానిటేషన్ మెరుగుపరచాలని, డైట్ లో నాణ్యత పెంచాలని, ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న క్రిటికల్ కేర్ యూనిట్ జూన్ 2026 నాటికి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. ఆమె వెంట సబ్ కలెక్టర్ సంజన సింహ, తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సౌభాగ్యవాణి, వైద్య బ అందం ఉన్నారు.

ఉపాధి హామీ చట్టం పేరు మార్పు తగదు

తాడికొండ - డిసెంబర్

కేంద్ర ప్రభుత్వం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి వీబీ జి రామ్ జి అని పేరు మార్చడం తగదని, ఇది కేంద్ర ప్రభుత్వం నిరంకుశత్వానికి నిదర్శనమని తాడికొండ రైతు సంఘం కార్యదర్శి చింతల భాస్కరరావు అన్నారు. తాడికొండ బస్టాండ్ ఆవరణంలో ఈ మేరకు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఎందుకు రద్దు చేయవలసి వచ్చిందని ప్రశ్నించారు. ఈ కొత్త బిల్లు ఉపాధిని హరించేదిగా ఉందని మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టటమే ఉండాలని అన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బాణావత్ భద్రయ్య, జోషి, పిచ్చయ్య, మాణిక్యమ్మ, సుభాని, రైతు కూలీలు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న ఏవో సుబ్రహ్మణ్యం

పలుగ్రామాల్లో పొలం పిలుస్తోంది

ప్రజాశక్తి - పెదనందిపాడు

మండలంలోని రావిపాడు, గోగులమూడి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి ఐ.సుబ్రహ్మణ్యం నిర్వహించారు. రైతులందరూ ఖచ్చితంగా రబీ సీజన్కి సంబంధించి పంట నమోదు చేయించుకోవాలని రైతులకు తెలిపారు. అదే విధంగా పొగాకు హెచ్డి నల్లబర్లీ సాగు చేయరాదని ప్రత్యామ్నాయ పంటలైన మొక్కజొన్న, అపరాలు వేసుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విఏఏ జి.చంద్రశేఖర్, వి.హెచ్.ఏ జీ.యోనుష్, రైతులు పాల్గొన్నారు..

మేరికపూడిలో..

ప్రజాశక్తి - ఫిరంగిపురం

మండలంలోని మేరికపూడి గ్రామంలో పొలంపిలుస్తుంది కార్యక్రమంలో మంగళవారం జరిగింది. సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్.మోహన్ రావు, మండల వ్యవసాయ అధికారి జె.వాసంతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మోహన్రావు మాట్లాడుతూ పురుగు మందుల డీలర్లు స్టాకును బ్లాక్ బోర్డుపై ప్రదర్శించాలని తెలిపినారు. వ్యవసాయ విస్తరణ అధికారి షేక్ సుభాని వ్యవసాయ సహాయకులు గౌస్ మల్లికా తదితరులు పాల్గొన్నారు.

దొండపాడులో పశువైద్య శిబిరం

ప్రజాశక్తి - తుళ్లూరు

మండలంలోని దొండపాడులో పశు సంవర్ధక శాఖ, పశుగణాబివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత పశు గర్భకోశ వ్యాధుల నివారణ శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరాన్ని మాజీ ఎంపిటిసి, రాజధాని మహిళా మండలి అధ్యక్షురాలు మైనేని గిరిజా, టిడిపి గ్రామ అధ్యక్షులు నెలకుదిటి తిరుపతిరావు ప్రారంభించారు. 97 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స, 25 పశువులకు చూడి పరీక్షలు, 46 దూడలకు నులిపురుగుల నివారణ మందులు, 34 పశువులకు అనారోగ్య సంబంధిత చికిత్సలు చేశారు. పశువైద్య సహాయ సంచాలకులు డాక్టర్ రాయపరెడ్డి, ఎస్.రేణుకాదేవి, కె.నాగేశ్వరరావు, ఆర్.రవితేజ, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు నియామక పత్రాలు పంపంణీ

ప్రజాశక్తి - తెనాలి

మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు నియామక పత్రాలను ఎన్ఆర్ఐ డిగ్రీ కళాశాల సీఈవో సిహెచ్ ఉమామహేశ్వరరావు అందజేశారు. స్థానిక శివాజీ చౌక్ లోని ఎన్ఆర్ఐ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఈనెల 21, 22, 23 తేదీలలో సదరన్ ల్యాండ్, ట్రూ ప్రాజెక్ట్స్, 3ఐ ఇన్ఫో, కారట్ లెన్ కంపెనీలు జాబ్ మేళా నిర్వహించాయి. కళాశాల నుంచి జాబ్ మేళాకు హాజరైన వారిలో 96 మంది విద్యార్థులు ఉద్యోగాలు పొందారని తెలిపారు. ఎంపికైన వారికి ఆయా కంపెనీలు పంపిన నియామక పత్రాలు మంగళవారం అందించారు. విద్యార్థులను ఉమామహేశ్వరరావు అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎం.లాజర్ బాబు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్ ఎన్.శివన్నారాయణ, కె.కృష్ణారెడ్డి, శశిధర్, అరుణ్ బాబు, చక్రవర్తి, తిమోతి, పలువురు అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

కోలాహలంగా మంగళగిరి ప్రీమియర్ లీగ్

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్ర ఐటీ విద్యాశాఖల మంత్రి, మంగళగిరి శాసన సభ్యులు నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణం(భోగి ఎస్టేట్స్)లో జరుగుతున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్ -4 పోటీలు కోలాహలంగా కొనసాగుతున్నాయి. 3వ రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు 10 జట్ల మధ్య 5 మ్యాచ్లు జరిగాయి. వీటిలో జేకేసీ యూత్ వర్సెస్ పీసీ వైల్డ్ థండర్స్ మధ్య జరిగిన మ్యాచ్ లో జేకేసీ యూత్ విజయం సాధించింది. రఫ్ రైడర్స్ చినకాకాని వర్సెస్ వారాహి వారియర్స్ మధ్య జరిగిన మ్యాచ్ లో రఫ్ రైడర్స్ చినకాకాని జట్టు గెలుపొందింది. రైల్వే లైన్స్ వర్సెస్ యంగ్ స్టార్స్ సీకే మధ్య జరిగిన మాచ్ఛ్ లో రైల్వే లైన్స్ జట్టు, 6వ బెటాలియన్ వర్సెస్ రైజింగ్ స్టార్స్ మధ్య జరిగిన మ్యాచ్లో 6వ బెటాలియన్, టీమ్ భార్గవ పేట వర్సెస్ రన్ రైడర్స్ రెసిడెన్స్ మధ్య జరిగిన మ్యాచ్ లో టీమ్ భార్గవ పేట జట్లు విజయం సాధించాయి. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్గా నిలిచిన క్రీడాకారులకు మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ సహకారంతో నగదు బహుమతి, ట్రోఫీలను కూటమి నాయకులు అందజేశారు.

టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందజేసిన అమ్మ చారిటబుల్ ట్రస్ట్

స్టడీ మెటీరియల్ అందజేస్తున్న తహశీల్దార్ హేనా ప్రియ

ప్రజాశక్తి - పెదనందిపాడు

అమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, పెదనందిపాడు వరగాని గ్రామ రెవెన్యూ అధికారి జాష్టి అనిల్ తమ ట్రస్ట్ సభ్యుల సహకారంతో మండలంలోని 9 ప్రభుత్వ పాఠశాలల లోని 195 మంది పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ బుక్స్ను తహశీల్దార్ హేనా ప్రియ, ఎంఈఓ1 రమేష్బాబు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వారు దాతల సహకారంతో పేద విద్యార్థులకు అండగా ఉండాలనే ఆలోచన వారికి రావడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవింద్ శ్రీనివాసరావు, డిప్యూటీ తహశీల్దార్ కరిముల్లా, ఎంఈఓ-2 పోపూరి జాకబ్, ఆర్ఐ అబీద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ డీఈఓ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి- తాడేపల్లి

పదో తరగతి విద్యార్థిని విద్యార్థుల ఉత్తమ ఫలితాలకై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యాశక్తి కార్యక్రమము, 100 రోజుల సంసిద్ధత కార్యక్రమం అమలు, పనితీరును తెనాలి ఉప విద్యాశాఖ అధికారిణి జి.శాంతకుమారి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్లిప్ టెస్టుల మార్కులు మరియు రైసింగ్ స్టార్స్,షైనింగ్ స్టార్స్ విద్యార్థిని విద్యార్థుల ప్రగతిని రికార్డులను పరిశీలించారు. బడికి సరిగా హాజరుకాని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులను బడికి ప్రతిరోజు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, గత సంవత్సరం కంటే మెరుగైన 10వ తరగతి ఫలితాలు సాధించాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ప్రణాళిక బద్ధంగా సమన్వయంతో కృషి చేస్తే అత్యుత్తమ ఫలితాలు సాధ్యపడతాయని తెలిపారు. ఎంఈఓ డి.నాగేశ్వరరావు మాట్లాడుతూ చదువులో వెనకబడిన విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకొని ఉత్తీర్ణతకు చేయాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమిరెడ్డి తాటిరెడ్డి మాట్డాడారు. తమ పాఠశాల నుండి అధిక సంఖ్యలో ఎన్ ఎం ఎస్ స్కాలర్షిప్కి తర్వాత సాధిస్తున్నారని వివరించారు. మండల, జిల్లా, రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణించడంతోపాటు, సైన్స్ ప్రాజెక్ట్, క్విజ్ కార్యక్రమాలు, డిబేటింగ్, ఒకేషనల్ ట్రెనింగ్ పొందుతున్నారని, ప్రభుత్వం జారీ చేసే సర్టిఫికెట్ అందుకుంటున్నారని చెప్పారు. కార్యక్రమంలో యు.భాస్కర హనుమత ప్రసాద్, ఉపాధ్యాయులు ఎస్కె.అన్వర్, ఉమా కుమారి, నాంచారయ్య, భువనేశ్వరి పాల్గొన్నారు.

వివరాలు అడిగి తెలుసుకుంటున్న శాంతకుమారి

దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

385 రోజులుగా సిమెంట్ కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి-తాడేపల్లి

చట్ట ప్రకారం తమకు రావాల్సిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు మంగళవారం నాటికి 385 రోజుకు చేరుకున్నాయి. దీక్షలను కార్మికుల నాయకుడు కె.స్టీవెన్, మొలక శారదా, వి.లక్ష్మి, రిబ్కా, సువర్ణకుమారి ప్రారంభించారు. దీక్షల్లో వైసాంబశివ రావు, రమాదేవి, ఈదులమూడి శారమ్మ, షేక్ ఇమాంబి, మల్లె శివకుమారి కూర్చున్నారు. కార్యక్రమంలో సుభాని, అంకయ్య, తుపాకుల నాగేశ్వరావు, పిచ్చయ్య, యాహిషువా, ఏసోబు, ఆదినారాయణ, ఇశ్రాయిల్, మాణిక్యారావు, గురవయ్య, సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

బహుమతులు పొందిన విద్యార్థులు

ఘనంగా గణిత వారోత్సవాలు

ప్రజాశక్తి - పెదకాకాని

నంబూరులోని శ్రీ హనుమత్ కాళీ వరప్రసాద్ ట్రస్ట్ స్కూల్లో నేషనల్ మ్యాథమెటిక్స్ డే సందర్భంగా గణిత వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలోని విద్యార్థులు మ్యాథ్స్ ప్రాజెక్ట్ చేసి ప్రదర్శించారు. మాథ్స్ స్క్రీనింగ్ టెస్ట్ ఆధారంగా క్విజ్ పోటీలు నిర్వహించారు. కరస్పాండెంట్ సాయిబాబా గారు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎకడమిక్ అడ్వైజర్ రాఘవేంద్ర, సిఏఓ రూప్కుమార్, ప్రిన్సిపల్ వాణి, మాథ్స్ అధ్యాపకుడు శ్రీనివాస్, రాజ్యలక్ష్మి ఈ కార్యక్రమాలను మాథ్స్ టీచర్స్ సహకారంతో నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

స్థానిక సెయింట్ జోసెఫ్ సీబీఎస్సీ పాఠశాలలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి పులిపాటి రమణయ్య మాట్లాడారు. చిన్నారు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరి ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రెవరెండ్ ఫాదర్ డాక్టర్ రవిశంకర్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చైర్మన్ కు నియామక పత్రం అందజేస్తున్న ఈవో శ్రీనివాసరావు

కొండపాటూరు ఆలయ చైర్మన్గా పొన్నం వీరయ్య చౌదరి

ప్రజాశక్తి - కాకుమాను

కాకుమాను మండలంలోని కొండపాటూరు పోలేరమ్మ అమ్మవారి దేవస్థానం ధర్మకర్తల మండలి నూతన చైర్మన్ పొన్నం వీరయ్య చౌదరి ఎంపికయ్యారు. 11 మందితో ధర్మకర్తల మండలిని ఏర్పాటు చేసినట్లు ఆలయ ఈవో శ్రీనివాస రావు తెలిపారు. ఆలయ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని నూతన చైర్మన్ వీరయ్య చౌదరి తెలిపారు. ధర్మకర్తల మండలికి ఈవో, గ్రామ పెద్దలు అభినందనలు తెలియజేశారు.

గుంటూరు రైల్వే స్టేషన్‌లో అధునాతన వసతులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు రైల్వే స్టేషన్‌లో స్లీపింగ్ పాడ్స్ సౌకర్యంతో పాటు వసతి గదులను డిఆర్‌ఎం సుధేష్ణ సేన్ మంగళవారం ప్రారంభించారు. ప్రయాణీకుల సౌకర్యాలను మెరుగుపరచడంతో పాటు నాన్-ఫేర్ ఆదాయాలను పెంచే లక్ష్యంతో వీటిని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఒకటో నెంబ రు ప్లాట్‌ఫాంపై స్లీపింగ్ పాడ్స్ సౌకర్యం కుటుం బాలు మహిళా ప్రయాణ ికులతో సహా ప్రయాణీ కులకు సురక్షితమైన, ఆధునికమైన సరసమైన స్వల్పకాలిక వసతిని అందిస్తున్నామని ఆమె తెలిపారు. స్లీపింగ్ పాడ్స్ సౌకర్యం మొత్తం 64 పడకల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. 52 సింగిల్ బెడ్‌లు, 12 డబుల్ బెడ్‌లు అందుబాటులో ఉంటాయన్నారు. ఉచిత వైఫై సౌకర్యంతో పాటు వేడి నీటి సరఫరా, స్నాక్స్ బార్, ట్రావెల్ డెస్క్, విశాలమైన పరిశుభ్రమైన నిద్ర ప్రాంతాలుశుభ్రమైన టాయిలెట్ సౌకర్యాలు, సామాగ్రిని సురక్షితంగా నిల్వ చేయడానికి లాకర్ సౌకర్యం ఉందన్నారు. సింగిల్ బెడ్ 3 గంటల వరకు రూ.150, 3 గంటల నుంచి 24 గంటల వరకు రూ.300, డబుల్ బెడ్ మూడు గంటల వరకు రూ.250, 3 నుండి 24 గంటలు రూ. 500వసూలు చేస్తారు. ఎడిఆర్‌ఎం రమేష్ కుమార్, సీనియర్ డిసిఎం ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వసతి గదులను ప్రారంభిస్తున్న డిఆర్‌ఎం సుధేష్ణ సేన్

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు

సుమేధాలో సెమీక్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక ఎన్‌జిజిఒ కాలనీలోని సుమేధా హైస్కూల్లో సెమీక్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో చిన్నారులు శాంటాక్లాజ్ వేషధారణలో అలరించారు. ఈ కార్యక్రమంలో ఆదరణకర్త మినిస్ట్రీస్ ఫౌండర్ సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని క్రీస్తు జననం, క్రిస్మస్ ప్రాముఖ్యతను వివరించారు. అలాగే స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి ప్రసంగించారు. విద్యార్థులు క్రీస్తు జనన నృత్య రూపకాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కిట్స్ అక్షర్‌లో సెమీక్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు

యనమదలలోని కిట్స్ అక్షర్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బ్రదర్ కె.రాజ్‌కిషోర్ హాజరై ప్రేమ, క్రిస్మస్ సందేసంతోపాటు సంతోషం, సమాధానం, క్షమించ టం, ఇవ్వటం, మన జీవన విధానంలో అలవాటు చేసుకో వాలని తెలిపారు. కార్యక్రమానికి కళాశాల చైర్మన్ డాక్టర్ కోయ సుబ్బారావు, సెక్రటరీ కోయి శేఖర్, డైరెక్టర్ గోగినేని సాంబశివరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకోటయ్య హాజరయ్యారు. కోయి సుబ్బారావు మాట్లాడుతూ జనుల పట్ల ప్రేమ, దయ, కలిగి ఉండాలన్నారు. వేడుకలలో భాగంగా కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.విద్యార్థులు సాంస్కతిక కార్యక్రమాలతో క్రీస్తు పుట్టుకను తెలియజేశారు. కార్యక్రమానికి వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న చైర్మన్, సెక్రెటరీ, డైరెక్టర్లు

మలినేని కాలేజీలో ముగిసిన బూట్ క్యాంప్

ప్రజాశక్తి-గుంటూరు

మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో జెఎన్‌టి యు కాకినాడ, ఐఎస్ ఈఎ, మెయిటీ సహకారంతో ఏజెంట క్ ఏఐ ఆధారిత సైబర్ సెక్యూరిటీ అంశంపై 18 నుండి 23 వరకూ నిర్వహించిన బూట్‌క్యాంప్, 24 గంటల హ్యాకథాన్ మంగళ వారం ముగిసింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినులకు సైబర్ ముప్పు స్వభావం, నెట్‌వర్క్ భద్రత, మాల్వేర్ విశ్లేషణ, ఏఐ ఆధారిత ముప్పు గుర్తింపు, స్వయంచాలక రెస్పాన్స్ సిస్టమ్స్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఏజెంటిక్ ఎఐ ఉపయోగించి, రియల్‌టైమ్‌లో సైబర్ దాడులను గుర్తించి, వాటిని స్వయంచాలకంగా నివారించే విధానాలపై శిక్షణ ఇచ్చారు. 24 గంటల హ్యాకథాన్‌లో విద్యార్థినులు బృందాలుగా పాల్గొని, సైబర్ సెక్యూరిటీకి సంబంధించిన వాస్తవ సమస్యలకు ఏజెంటిక్ ఎఐ ఆధారిత వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేశారు. ఈ కార్య క్రమం ద్వారా వారి సాంకేతిక నైపుణ్యాలు, సమస్య పరిష్కార సామర్థ్యం, టీమ్‌వర్క్, ఇన్నోవేషన్ దృక్పథం మరింత పెరిగాయని కళాశాల చైర్మన్ డాక్టర్ ఎం.పెరుమాళ్లు అన్నారు. స్పేస్ సైంటిస్ట్ చందు సాంబశివరావు, టెక్సోరా సీఈఓ కొల్లా అశోక్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నైపుణ్యాలను పెంపొందించటంలో, భవిష్యత్‌లో సురక్షితమైన డిజిటల్ సమాజ నిర్మాణానికి తోడ్పడతాయని అన్నారు. కార్య క్రమంలో కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ జె. అప్పారావు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న చందూ సాంబశివరావు

15 నుండి అన్ని కార్యాలయాల్లో ఈ - ఆఫీసు విధానం : జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు : గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకూ అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జనవరి 15 నాటికి ఈ - ఆఫీసు విధానం అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. మంగళ వారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవతో కలిసి ధాన్యం కొనుగోలు, వ్యవసాయం, హౌసింగ్, ఉపాధి హామీ పథకం, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు జరిగేలా చూడాలన్నారు. రబీకి యూరియా అందుబాటులో ఉంచాలన్నారు. ప్రైవేటు డీలర్లు అధిక ధరలకు విక్రయించకుండా మండలస్థాయి కమిటీ నిరంతరం పర్యవేక్షిం చాలని చెప్పారు. దేశవ్యాప్తంగా ఉన్న స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తుల అమ్మకాల కోసం జనవరి 3 నుండి 15 వరకూ గుంటూరులో నిర్వహిస్తున్న సరస్ 2026 ఎగ్జిబిషన్‌పై జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ఉగాది నాటికి ఐదు లక్షల గృహప్రవేశాలు సిద్ధం చేయటంలో భాగంగా జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాల మేరకు గృహాలను పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్‌ఎస్‌కె.ఖాజావలి, సిపిఒ శేషశ్రీ, వివిధ శాఖల అధికారులు పాల్గొనానరు.

మాట్లాడుతున్న కలెక్టర్

మాదక ద్రవ్యాల నిర్మూలనకు కృషి

గుంటూరు ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి

గుంటూరులో భారీ ర్యాలీలో పాల్గొన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు కృషి చేస్తున్నట్టు గుంటూరు ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి తెలిపారు. గుంటూరు గాంధీ పార్కు వద్ద మంగళవారం ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో ప్రజల్లో మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో నిర్వహించిన ర్యాలీలో ఐజి త్రిపాఠితో పాటు ఈగల్ ఐజి ఆకే రవికృష్ణ, జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ ఇతర పోలీస్ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలు, చట్టపరంగా ఎదురయ్యే పరిణామాలు, అలాగే సమాజంలో వ్యక్తిపై పడే ప్రతికూల ప్రభావాలపై ప్రజలకు అధికారులు ఈ సందర్భంగా వివరించారు. 'డ్రగ్స్ వద్దు బ్రో' 'సంకల్పం' కార్యక్రమాలకు సంబంధించిన అవగాహన ర్యాలీ నిర్వహించారు. మాదక ద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి పోలీస్ శాఖ, ప్రజా ప్రతినిధులు మాత్రమే కాకుండా ప్రజల భాగస్వామ్యం కూడా అత్యంత అవసరమని త్రిపాఠీ తెలిపారు. దృఢమైన యువశక్తి నిర్మాణమే లక్ష్యంగా అందరూ "సంకల్పం" తో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నేటి యువతను పట్టి పీడిస్తున్న ప్రధాన సమస్య మాదక ద్రవ్యాల వ్యసనం అని, యువశక్తి సమృద్ధిగా ఉన్న భారతదేశాన్ని దెబ్బతీయాలనే ఉద్దేశంతో శత్రు దేశాలు నార్కోటిక్ టెర్రరిజాన్ని ప్రోత్సహిస్తున్నాయని ఈగల్ ఐజి రవికృష పేర్కొన్నారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలను కేవలం అవగాహన ద్వారా మాత్రమే నిర్మూలించగలమని, వాటి దుష్ప్రభావాలు మరియు చట్టపరమైన కఠిన చర్యలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించినప్పుడే యువత వీటికి దూరంగా ఉంటారని జిల్లా వకుల్ జిందాల్ తెలిపారు. రాష్ట్రంలో డ్రగ్స్‌ను మూలాలతో సహా నిర్మూలించేందుకు ప్రభుత్వం కట్టుదిట్టంగా చర్యలు చేపడుతోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిది వర్ల రామయ్య తెలిపారు. హాజరైన ఇతర ప్రజా ప్రతినిధులు కూడా జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు తమ పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ నేత త్వంలో విధ పాఠశాలలు మరియు కళాశాలల విద్యార్థులు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అవగాహన స్లొగన్స్ ఇస్తూ మహాత్మ గాంధీ పార్క్ నుంచి జిన్నా టవర్ సెంటర్, పాత బస్టాండ్ సెంటర్, టౌన్ చర్చ్ సెంటర్ మీదుగా ఈస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్దనున్న ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. గుంటూరు మేయర్ కోవెలమూడి రవీంద్ర, డిప్యూటీ మేయర్ సజీల, టిడిపి నాయకులు దాసరి రాజా మాస్టారు, డిఎస్‌పి అబ్దుల్ అజీజ్, కొత్తపేట, లాలాపేట, పాత గుంటూరు పోలీసులు పాల్గొన్నారు.

ప్రణాళిక లేక ప్రజలకు ఇక్కట్లు

బెటర్ శంకర్ విలాస్ ఫ్లై ఓవర్ జెఎసి కన్వీనర్ భారవి

ప్రజాశక్తి-గుంటూరు

శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణానికి సంబం ధించి రోడ్డు విస్తరణకు భూసేకరణ చేస్తామనికేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రకటించటం హర్షణీయమని, జెఎసి మొదటి నుండి ఇదే కోరుతున్నామని జెఎసి ఫర్ బెటర్ శంకర్‌విలాస్ ఫ్లైఓవర్ కన్వీనర్ ఎల్.ఎస్.భారవి అన్నారు. బ్రాడీపేటలోని యుటిఎఫ్ సమావేశ మందిరంలో నిర్వహించిన విలేకరుల సమా వేశంలో భారవి మాట్లాడుతూ శంకర్ విలాస్ ఫ్లైఓవర్‌కు సంబంధించి మొదటి నుండి ప్రజల పక్షాన జెఎసి అనేక సవరణలు సూచించిందని, కానీ అధికారులు ఒక్కటీ పట్టించుకోలేదన్నారు. 120 అడుగుల విస్తరణకు ముందుస్తుగా భూసేకరణ చేసి, పరిహారం అందచేయాల్సి ఉందని, కానీ అలా చేయలేదన్నారు. ముందస్తు అనుమతులు తీసుకొని, రోడ్డు విస్తరణ పనులు పూర్తిచేసి ఉంటే నేడు ప్రజలకు ఇబ్బందులు ఉండేవి కావన్నారు. ముందుగా ఆర్‌యుబి నిర్మించాలని, అన్ని అనుమతులు తీసుకొని ప్రణాళికాబద్ధంగా నిర్మించాలని కోరామని, కానీ అనుమతులు రాకుండానే బ్రిడ్జి కూల్చివేశా రన్నారు. ఫలితంగా నగర ప్రజలు ట్రాఫిక్ కష్టాలతో నగరం చూస్తున్నారని అన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే హైకోర్టు అడ్వకేట్ కమిషన్ నియమించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను విచారించిం దన్నారు. హైకోర్టు కమిషన్ ఇటీవల సందర్శిం చినప్పుడు ప్రాజెక్ట్ ప్లాన్ సైట్ వద్ద ప్రదర్శిం చాలని పౌర సంఘాలు కోరగా తెల్లారేసరికి ఏర్పాటు చేస్తామని ఇంత వరకూ ఏర్పాటు చేయ లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరా లోచించి, ప్రజల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకొని తగిన నిర్మాణం చేపట్టాలని కోరారు. ముఖ్యంగా ప్రస్తుత డిజైన్‌లో సర్వీసు రోడ్లు 18 అడుగులు సరిపోవని, కనీసం 30 అడుగులు ఇవ్వాలని, హిందూ కాలేజి సెంటర్ నుండి లాడ్జి సెంటర్ వరకూ ఐకానిక్ బ్రిడ్జి నిర్మించాలని కోరారు. ప్రస్తుత ఎర్త్‌వాల్ డిజైన్ వల్ల ట్రాఫిక్ సమస్యలు పెరుగుతాయన్నారు. అదే విధంగా కొంత మందికి రోడ్డు విస్తరణకు అంగీకరిం చారని చెబుతున్న అధికారులు వారి ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేయలేదని, మరి యజమా నులకు నమ్మకం ఎలా వస్తుందని ప్రశ్నించారు. సమావేశంలో సమావేశంలో జెఎసి నాయకులు ఎన్.కమలకాంత్, ఎం.రాధాకృష్ణ, వి.సదా శివరావు, బి.శ్రీనివాసరావు, జి.వెంకటరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న భారవి

నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలి

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలో వార్డుల వారీగా తాగునీటి సరఫరాపై ఏఈలు, ఎమినిటి కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని, ఎక్కడైనా పూర్తిస్థాయిలో సరఫరా కాకపోతే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం కృష్ణబాబు కాలనీ, కెవిపి కాలనీ, కోదండరామయ్య నగర్, పట్టాభిపురం ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరా, పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించి, సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ కష్ణబాబు కాలనీ నుండి తాగునీటి సరఫరాపై గ్రీవెన్స్‌లో అందిన ఫిర్యాదు మేరకు ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పర్యటించి, ఫిర్యాదుదారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. రిజర్వాయర్ నుండి చివరి ప్రాంతాలకు త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎమినిటి కార్యదర్శులు నీటి సరఫరా సమయంలో క్షేత్ర స్థాయిలో సరఫరా తనిఖీ, క్లోరిన్ శ్యాంపిల్స్ సేకరణ చేయాలన్నారు.పర్యటనలో డిసిపీ సూరజ్‌కుమార్, బయాలజిస్ట్ రాజు నాయక్, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్